ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 03 సంచిక -3 పేజీలు - 08 వెల - 04/-

ఆదివారం 7 డిసెంబర్ 2025

## సిరీస్ కైవసం

### వైజాగ్ వన్డేలో టీమిండియా ఘన విజయం...

- మూడో వన్డేలో దక్షిణాఫ్రికాను చిత్తు చేసిన భారత్
- అజేయ సెంచరీతో చెలరేగిన యశస్వి జైస్వాల్
- చెరో నాలుగు వికెట్లతో సత్తా చాటిన కుల్దీప్, ప్రసిద్ధ్ కృష్ణ




2లో.

## రూపాయి పతనం పూర్తిగా ప్రతికూలం కాదు

- ఎగుమతిదారులకు ప్రయోజనకరమేనన్న నిర్మలా సీతారామన్
- డాలర్ తో పోలిస్తే రికార్డు స్థాయిలో పడిపోయిన రూపాయి విలువ
- సమీప భవిష్యత్తులో రూ.91 మార్క్ తాకనుందని అంచనా



# పరకామణి చోరీ చిన్న దొంగతనమా?

### శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు

- పరకామణి దొంగతనం చిన్నది ఎలా అవుతుంది
- దానిని సెటిల్‌మెంట్ ఎలా చేస్తారు
- జగన్‌కు దేవుడన్నా లెక్కలేకుండా పోయింది
- జగన్ మూలంగా మాఫియాలు తయారయ్యారు
- శాంతిభద్రతలపై రాజీపడేది లేదు
- మీడియా చిట్‌చాట్‌లో సిఎం చంద్రబాబు నాయుడు

**అమరావతి,డిసెంబరు6 ఆంధ్ర ప్రగతి**

శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా మాట్లాడే తీరు అంటూ ఫైర్ అయ్యారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మండిపడ్డారు. శనివారం అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి సీఎం చంద్రబాబు వచ్చారు. ఈ సందర్భంగా పార్టీ నేతలతో పలు కీలక అంశాలపై మాట్లాడారు. అనంతరం మీడియా ప్రతినిధులతో ముఖ్యమంత్రి చిట్‌చాట్ చేశారు. శ్రీవారి పరకామణి దొంగతనం వ్యవహారంపై జగన్ చేసిన వ్యాఖ్యలను మీడియా ప్రతినిధులు ప్రస్తావించారు. పరకామణి దొంగతనం చిన్న దొంగతనం అంటూ జగన్ వ్యాఖ్యలు అందరినీ విస్తుగొలిపాయని చెప్పుకొచ్చారు. జగన్‌కు దేవుడన్నా లెక్కలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వేంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలన్నా లెక్కలేదని... ఆలయాలు పవిత్రత అన్నా లెక్కలేదని ధ్వజమెత్తారు. 'జగన్ తన బాబాయి వివేకా హత్యనే సెటిల్ చేసుకుందామని చూశారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల పరకామణి చోరీని కూడా సెటిల్ చేయాలని చూశారు.. ఇంతకంటే ఘోరం ఉంటుందా? దొంగతనాన్ని కూడా మిగతా 2లో...



## ఇండిగోపై కేంద్రం కన్నెర్ర..

### సీఈఓ తొలగింపు, భారీ జరిమానాకు యోచన..!

- పైలట్ల విశ్రాంతి నిబంధనల అమలులో గందరగోళం
- భారీ జరిమానాతో పాటు విమానాల సంఖ్య తగ్గింపునకు యోచన
- కొత్త నిబంధనలను తాత్కాలికంగా నిలిపివేసిన ప్రభుత్వం
- సంక్షోభంపై ఉన్నత స్థాయి విచారణకు ఆదేశం

2లో.




## హిల్ట్ పాలసీపైతెలంగాణ హైకోర్టు స్టేకు నిరాకరణ..

### ఇది కేవలం విధానపరమైన ప్రకటనేనన్న ప్రభుత్వ వాదనతో ఏకీభావం

- కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు
- కాలుష్య పరిశ్రమల తరలింపుకే పాలసీ తెచ్చామన్న అడ్వకేట్ జనరల్
- మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధమంటూ పిటిషనర్ల ఆందోళన



2లో.

## గిరిజనులకు జీవనోపాధి మార్గాలు పెంచాలి

- -పకడ్బందీ ప్రణాళికను అమలు చేయాలి
- - గిరిజన ఉత్పత్తుల పెంపు, మార్కెటింగ్ అవసరం
- -ఎకో టూరిజం మీద అవగాహన కల్పిస్తే ఆదాయ వృద్ధి
- -ఉప ముఖ్యమంత్రి, మంత్రిపవన్ కళ్యాణ్


**అమరావతి,డిసెంబరు6 ఆంధ్ర ప్రగతి**

అడవిని నమ్ముకొని బతికే గిరిజనుల జీవన ప్రమాణాలు పెరిగేలా యంత్రాంగం పనిచేయాలి. వారి ఆదాయ మార్గాలు పెంచాలి. దానికి తగినట్లుగా ప్రత్యేక అభివ ృద్ధి కార్యక్రమాలను రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివ ృద్ధి శాఖ మంత్రిపవన్ కళ్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. అటవీ ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్, ఎకో టూరిజం, పర్యాటకం పెంపు వంటి కీలకమైన అంశాలను ప్రాతిపదికగా తీసుకొని గిరిజన మిగతా 2లో...



## ఏపీలోని పట్టణాలకు రూ. 281 కోట్లు..

- ఏపీలోని పట్టణాలకు 15వ ఆర్థిక సంఘం నిధులు
- రెండో విడతగా రూ. 281.89 కోట్ల విడుదల
- మౌలిక సదుపాయాల కల్పనకు నిధుల వినియోగం




2లో.

## ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో వైసీపీ నేతలకు ఎదురుదెబ్బ

- చెవిరెడ్డి భాస్కరరెడ్డి సహా నలుగురి బెయిల్ పిటిషన్ల కొట్టివేత
- నిందితులకు డిసెంబర్ 19 వరకు రిమాండ్ పొడిగించిన ఏసీబీ కోర్టు
- దర్యాప్తు దశలో బెయిల్ ఇస్తే కేసు ప్రభావితమవుతుందని ప్రాసిక్యూషన్ వాదన



2లో.

## గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్ల పరిశీలన

### ఏరియల్ సర్వే నిర్వహించిన సిఎం రేవంత్


**హైదరాబాద్,డిసెంబరు6 ఆంధ్ర ప్రగతి**

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. శనివారం సాయంత్రం ఏరియల్ వ్యూ ద్వారా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించారు. రేవంత్ వెంట మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూడా ఉన్నారు. మిగతా 2లో...




## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం..

### ఐదుగురు ఏపీ భక్తుల మృతి



# ఇండిగోపై కేంద్రం కన్నెర్ర..

న్యూఢిల్లీ,,**డిసెంబరు6 ఆంధ్ర ప్రగతి**

దేశీయ విమానయాన దిగ్గజం ఇండిగోపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. పైలట్ల విశ్రాంతి సమయానికి సంబంధించిన కొత్త నిబంధనల అమలులో గందరగోళం సృష్టించి, దేశవ్యాప్తంగా భారీగా విమానాలను రద్దు చేసినందుకు ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్‌ను పదవి నుంచి తొలగించాలని ఆ సంస్థను కోరాలని కేంద్రం యోచిస్తున్నట్లు సమాచారం.ఇండిగో వైఫల్యం కారణంగా వేలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురైన నేపథ్యంలో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆ సంస్థ అధికారులను ఇవాళ సాయంత్రం సమావేశానికి పిలిపించింది. సంస్థపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని, ఇందులో భాగంగా భారీ జరిమానా విధించే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఇండిగో నిర్వహించే విమానాల సంఖ్యను తగ్గించడం ద్వారా దేశంలోనే అతిపెద్ద విమానయాన సంస్థకు గట్టి సంకేతాలు పంపాలని యోచిస్తోంది.పైలట్లకు సుదీర్ఘ విశ్రాంతి కల్పించేందుకు ఏవియేషన్ రెగ్యులేటర్ తీసుకొచ్చిన కొత్త ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్ నిబంధనలకు అనుగుణంగా అవసరమైన పైలట్ల సంఖ్యను ఇండిగో యాజమాన్యం తప్పుగా అంచనా వేసింది. దీంతో ఒక్కసారిగా పైలట్ల కొరత ఏర్పడి, దేశీయ సర్వీసులను నడపడంలో సంస్థ తీవ్రంగా విఫలమైంది.ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం ప్రస్తుతానికి ఈ కొత్త ఎఫ్‌డీటీఎల్ నిబంధనలను తాత్కాలికంగా నిలిపివేసింది. మూడు రోజుల్లో పరిస్థితి చక్కబడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ సంక్షోభంపై ఉన్నత స్థాయి విచారణకు కూడా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# హిల్ట్ పాలసీపైతెలంగాణ హైకోర్టు స్టేకు నిరాకరణ..

**ఇది కేవలం విధానపరమైన**

**ప్రకటనేనన్న ప్రభుత్వ వాదనతో ఏకీభావం**

హైదరాబాద్ **డిసెంబరు6 ఆంధ్ర ప్రగతి**

హైదరాబాద్ నగరంలోని పారిశ్రామిక భూములను ఇతర అవసరాలకు కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిల్ట్ (హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ లైఫ్‌స్టైల్ టౌన్‌షిప్) పాలసీపై మధ్యంతర ఉత్తర్వులు (స్టే) ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఇది కేవలం విధానపరమైన ప్రకటన మాత్రమేనని, ఇంకా ఎలాంటి చర్యలు ప్రారంభించలేదని అడ్వకేట్ జనరల్ (ఏజీ) సుదర్శన్ రెడ్డి కోర్టుకు వివరించడంతో ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. హిల్ట్ పాలసీపై కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేస్తూ, తదుపరి విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది.ప్రభుత్వం నవంబర్ 22న జారీ చేసిన జీవో 27 హెచ్‌ఎండీఏ చట్టానికి, మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధంగా ఉందని ఆరోపిస్తూ ప్రొఫెసర్ కె. పురుషోత్తంరెడ్డి, ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కె.ఎ.పాల్ వేర్వేరుగా ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై జస్టిస్ శ్యాంకోసీ, జస్టిస్ చలపతిరావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కె. వివేక్‌రెడ్డి వాదిస్తూ, పారిశ్రామిక భూములను నివాస, వాణిజ్య సముదాయాలకు కేటాయించడం నిబంధనలకు విరుద్ధమన్నారు. దీనిపై స్టే విధించకపోతే ప్రభుత్వం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.అయితే, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి ఈ వాదనలను తీవ్రంగా వ్యతిరేకించారు. హైదరాబాద్‌ను "గ్రీన్ సిటీ"గా మార్చే లక్ష్యంతోనే కాలుష్య పరిశ్రమలను నగరం వెలుపలికి తరలించేందుకు ఈ పాలసీని తెచ్చామని తెలిపారు. బాలానగర్, కూకట్‌పల్లి, కాటేదాన్ ప్రాంతాల్లో కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇది కేవలం విధానపరమైన నిర్ణయమని, హెచ్‌ఎండీఏ చట్టం ప్రకారమే ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించి, మాస్టర్ ప్లాన్‌ను సవరిస్తామని, అందుకు ఇంకా సమయం ఉందని స్పష్టం చేశారు. ఏజీ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం, మధ్యంతర ఉత్తర్వులకు నిరాకరిస్తూ విచారణను వాయిదా వేసింది.

# పరకామణి చోరీ చిన్న దొంగతనమా?

**(మొదటి పేజీ తరువాయి)**

తప్పు కాదని చెప్పే వాళ్లను ఏమనాలని ఆగ్రహం చెందారు.సెంటిమెంట్ విషయాల్లో కూడా సెటిల్‌మెంట్ అంటూ వ్యాఖ్యాలా.? దొంగతనం చేసిన వ్యక్తి డబ్బులు తిరిగి కట్టాడు కదా...తప్పేముందని జగన్ అత్యంత అనైతికంగా వాదిస్తున్నారు. భక్తులు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. శ్రీవారి ఆలయంలో ప్రతి అంశంలోనూ భక్తుల సెంటిమెంట్ ముడిపడి ఉంటుంది. అలాంటి సున్నిత అంశాలను కూడా సెటిల్‌చేశామని తేలికగా జగన్ మాట్లాడుతున్నారు. భక్తుల ఇచ్చిన కానుకలు, ముడుపులను కొట్టేసిన దొంగలతో సెటిల్‌మెంట్ ఏంటని అన్నారు. శ్రీవారి హుండీలో చోరీపై జగన్ చేసిన వ్యాఖ్యలపై అన్నివర్గాల ప్రజల్లోనూ తీవ్ర ఆవేదన కనిపిస్తోందని చంద్రబాబు అన్నారు. వర్గాలు, ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా ఆ వ్యాఖ్యలను తప్పుపడుతున్నారు. రూ.72 వేలు అనేది చిన్న దొంగతనమని చెబుతున్నాడు. దేవుడు హుండీలో చోరీ చిన్న తప్పా? దాన్ని సెటిల్ చేయడం మహాపాపం కాదా? కోట్ల మంది భక్తుల విశ్వాసాలు దెబ్బతీసేలా పరకామణి విషయంలో జగన్ ఇలాంటి వ్యాఖ్యలు ఘోర పాపం కాదా' అని సీఎం చంద్రబాబు ప్రశ్నల వర్షం కురిపించారు.ఏమాత్రం నైతికత లేని వాళ్లే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారని మండిపడ్డారు. తిరుమల పరకామణిలో రూ.70వేల చోరీకి రూ.14కోట్ల ఆస్తి రాసిచ్చేందుకు సిద్ధపడ్డారంటే ఇంకెంత సంపాదించి ఉంటారని ప్రశ్నించారు. తితిదేలో దోపిడీ ఏ స్థాయిలో చేశారో దీనిబట్టే అర్థమవుతోందన్నారు. శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజమెత్తారు. జగన్‌కు దేవుడన్నా, ఏడుకొండల వాడి భక్తుల మనోభావాలు అన్నా, ఆలయాలు పవిత్రత అన్నా లెక్కలేదని దుయ్యబట్టారు. చుక్క పాలు లేకుండానే నెయ్యి తయారు చేసి దేవుడి ప్రసాదానికి సరఫరా చేసిన ఘనులా వీళ్లు అని సర్వత్రా చర్చ జరుగుతోంది. గతంలో నెల్లూరు, విజయనగరం జిల్లాలు ఎంతో ప్రశాంతంగా ఉండేవి.. వైకాపా హయాంలో నెల్లూరులో కూడా చాపకింద నీరులా మాఫియాను విస్తరింపజేశారు. లేడీడాన్స్ తయారవటం చూసి నాకే ఆశ్చర్యం కలిగింది. లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీ ప్రసక్తే లేదని స్పష్టం చేశా. శాంతి భద్రతలు అదుపు చేస్తున్నాం. అధికారం చేపట్టిన నాటికీ ఇప్పటికీ చాలా మార్పు వచ్చింది. రాజధానిలో సమస్యలన్నీ పరిష్కారమై అభివృద్ధి జరుగుతుంటే రైతులు, ప్రజలు ఆనందంగా ఉన్నారు. ఇది రాజకీయంగా కొందరు తట్టుకోలేక బాధపడుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన హైదరాబాద్ అభివృద్ధిని... నేటి అక్కడి పాలకులూ గుర్తిస్తున్నారు. ఆనాడు వేసిన అభివృద్ధి బీజం ఫలితంగానే కోకాపేటలో ఎకరం భూమి రికార్డు స్థాయిలో ధర పలుకుతోంది' అని సీఎం గుర్తుచేశారు.

# రూపాయి పతనం పూర్తిగా ప్రతికూలం కాదు

**ఎగుమతిదారులకు ప్రయోజనకరమేనన్న నిర్మలా సీతారామన్**

న్యూఢిల్లీ**డిసెంబరు6 ఆంధ్ర ప్రగతి**

అమెరికా డాలర్ తో పోలిస్తే రూపాయి విలువ రికార్డు స్థాయి కనిష్ఠానికి పడిపోయిన విషయం తెలిసిందే. డాలర్ తో రూపాయి మారకం విలువ ప్రస్తుతం 89.95 గా ఉంది. రెండు రోజుల క్రితం ఈ విలువ 90 కి చేరింది. సమీప భవిష్యత్తులో ఈ మారకం విలువ రూ.91కి చేరుతుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తాజాగా ఈ విషయంపై స్పందించారు. రూపాయి పతనం పూర్తిగా ప్రతికూలం కాదని చెప్పారు. హిందుస్థాన్ టైమ్స్ లీడర్ షిప్ సదస్సులో మాట్లాడుతూ.. రూపాయి పతనం వల్ల భారత దేశంలోని ఎగుమతిదారులకు ప్రయోజనకరమేనని మంత్రి అభిప్రాయపడ్డారు.భారత రూపాయి మారకం విలువ ఇటీవల అమెరికన్ డాలర్‌తో పోలిస్తే చారిత్రాత్మక కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఈ డిసెంబర్ 3న రూపాయి రూ. 90.43 వద్ద కనిష్ట స్థాయిని తాకింది. రూపాయి బలహీనపడటం వల్ల దిగుమతులు ఖరీదైనవిగా మారతాయి, ఇది ద్రవ్యోల్బణాన్ని పెంచుతుంది మరియు విదేశాలలో చదువుతున్న విద్యార్థులు, అంతర్జాతీయ ప్రయాణికుల బడ్జెట్‌లపై ప్రభావం చూపుతుంది. అయితే, బలహీనమైన రూపాయి భారతీయ ఎగుమతిదారులకు ప్రయోజనం చేకూర్చే అవకాశం ఉంది. ఎందుకంటే వారి ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్లలో చౌకగా మారతాయి.

# ఏపీలోని పట్టణాలకు రూ. 281 కోట్లు..

**ఏపీలోని పట్టణాలకు 15వ ఆర్థిక సంఘం నిధులు**

అమరావతి,**డిసెంబరు6 ఆంధ్ర ప్రగతి**

ఆంధ్రప్రదేశ్‌లోని పట్టణాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు విడుదలయ్యాయి. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు, పది లక్షల లోపు జనాభా ఉన్న (నాన్-మిలియన్ ప్లస్) నగరాలకు రెండో విడత గ్రాంట్‌గా రూ. 281.89 కోట్లను కేంద్రం మంజూరు చేసింది. ఈ నిధుల వినియోగానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు (జీవో) జారీ చేసింది.ఈ నిధులను ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం వినియోగించనున్నారు. ముఖ్యంగా రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా వంటి ప్రాథమిక అవసరాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. విడుదలైన నిధులను "టైడ్" మరియు "అన్-టైడ్" గ్రాంట్ల రూపంలో కేటాయించారు.

ఈ విధానం వల్ల ప్రతి పట్టణం తమ స్థానిక అవసరాలకు అనుగుణంగా నిధులను ఖర్చు చేసుకునేందుకు వెసులుబాటు కలుగుతుంది. ఏయే పనులకు ఎంత మొత్తం కేటాయించాలనేది స్థానిక పరిస్థితులను బట్టి నిర్ణయిస్తారు. ఈ నిధుల విడుదలతో రాష్ట్రంలోని చిన్న, మధ్య తరహా పట్టణాల్లో అభివృద్ధి పనులు మరింత వేగవంతం కానున్నాయి. ప్రభుత్వం జీవో జారీ చేయడంతో నిధుల వినియోగానికి మార్గం సుగమమైంది.

# గిరిజనులకు జీవనోపాధి మార్గాలు పెంచాలి

**(మొదటి పేజీ తరువాయి)**

యువతలో నిరుద్యోగ సమస్య లేకుండా చేయాలన్నారు. శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ శ్రీ దినేష్ కుమార్, ఎస్పీ శ్రీ అమిత్ బర్దర్ లతో ఉప ముఖ్యమంత్రివర్యులు మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ లో గతంలో అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్ గా పనిచేసి, ప్రస్తుతం చిత్తూరు కలెక్టర్ గా సేవలందిస్తున్న శ్రీ సుమిత్ కుమార్, గతంలో అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పీగా పనిచేసి ప్రస్తుతం శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీగా పని చేస్తున్న శ్రీ సతీష్ కుమార్ లు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా అటవీ ప్రాంతంలో గంజాయి నిర్మూలన అంశంపైనా చర్చించారు.

శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "ప్రపంచం వేగంగా ముందుకు వెళుతోంది. దేశంలోనూ గణనీయమైన మార్పులు వస్తున్నాయి. దీన్ని అందిపుచ్చుకోవాలి. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లోని వారి శక్తిని, శ్రమను ఉపయోగించుకొని వారి జీవన ప్రమాణాలను పెంచాలి. అటవీ ఉత్పత్తులు, ఆర్గానిక్ ప్రొడక్ట్స్ కి ఎంతో డిమాండ్ ఉంది. కాఫీ తోటలతోపాటు అడవిలో విరివిగా దొరికే ఉత్పత్తులను సాగు చేసేలా ప్రోత్సహించాలి. మార్కెట్ డిమాండు అనుసారం అటవీ ఉత్పత్తులను విరివిగా పెంచేలా చూడాలి. నిత్యం గిరిజనులతో మమేకం కావడం, వారి ఆలోచనలను వినడం, వారికి సహాయం చేయడం మర్చిపోవద్దు. వారిలో నూతన ఉత్తేజం నింపేలా కొత్త కార్యక్రమాలతో ఎప్పటికప్పుడు ముందుకు సాగాలి. గిరిజనుల ఆదాయం పెరగాలి. వారికి అన్ని సదుపాయాలు, సౌకర్యాలు అందాలి. విభిన్న మార్గాల్లో ఎలా ఆదాయం పొందాలో యువతలో స్ఫూర్తి నింపి, వారిని ఎంటర్ ప్రెన్యూర్స్ గా తీర్చిదిద్దాలి. వారిలో ఆత్మవిశ్వాసం పెంచేలా చేయాలి. ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను వారికి అందుబాటులోకి తీసుకురావాలి.

**ఉద్యాన పంటలకు ఉపాధి పనులకు అనుసంధానం**

ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యాన పంటలకు అనువుగా ఉంటుంది. దీన్ని ఉపాధి హామీతో అనుసంధానం చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయి. దీనిపై మరింత గా దృష్టి సారించి, వివిధ రకాల పనులకు ఉపాధి హామీ అనుసంధానం అయ్యేలా అధికారులు పరిశీలన చేయాలి. ఏజెన్సీలో ఉద్యాన పంటల విస్తీర్ణం పెంపుదలతో పాటు దానికి తగిన అనుసంధాన పనులు ఉపాధి పనుల్లో భాగంగా చేసుకునేందుకు వీలు కలుగుతుంది. ఇది గిరిజనులకు ఉపాధి కల్పనతో పాటు గిరిజన ప్రాంతాల్లో అటవీ ఉత్పత్తుల పెంపుదలకు ఎంతో తోడ్పాటునిస్తుంది. కాఫీ పంటలతో పాటు ఏజెన్సీలో అనువుగా ఉండే పంటలను పండించేలా కృషి చేయాలి.

**ప్రకృతిని రక్షిస్తూ పర్యాటకం పెంపుదల చేయాలి**

ఏజెన్సీ ప్రాంతాల్లో పర్యాటకం పెంపుదల ప్రధానం. ప్రతి ఒక్కరిరీ నేడు పర్యాటకం మీద ఆసక్తి పెరుగుతోంది. ఎకో టూరిజం అనేది ప్రపంచంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న రంగం. దీన్ని అందింపుచ్చుకోవాలి. సహజమైన ప్రకృతి సంపదకు ఏ మాత్రం నష్టం వాటిల్లకుండా ఎకో టూరిజం పెంపుదలపైన గిరిజనులకు తగిన అవగాహన కల్పించాలి. యువతకు టూరిజం వల్ల వచ్చే లాభాలు, పర్యాటకులకు వసతి కల్పించడం ద్వారా అందే ఆదాయం మీద చైతన్యం కల్పిస్తే మంచి ఫలితాలు వస్తాయి. అతి తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం సంపాదించే మార్గాలను వారికి చెప్పాల్సిన అవసరం ఉంది. సినిమాలు, సీరియళ్లతో పాటు ఓటీటీ కంటెంట్ లను ఏజెన్సీ ప్రాంతాల్లో షూట్ చేసుకునేలా ప్రోత్సహించాలి. దీని వల్ల గిరిజనులకు ఆదాయం పెరగడంతో పాటు యువతకు ఉపాధి లభిస్తుంది.

గిరిజన ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి, వారి జీవన ప్రమాణాల పెంపునకు తీసుకుంటున్న చర్యలపై ఎప్పటికప్పుడు చర్చిద్దాం. నిరంతర అనుశీలన చేసి, నెలవారీ రిపోర్టులతో ముందుకు సాగుదాం. సమన్వయంతో యంత్రాంగం ముందుకు సాగితే కచ్చితంగా గిరిజనుల బతుకు చిత్రాలు మారుతాయి. దీనికి అనుగుణంగా పకడ్బందీ ప్రణాళికను సిద్ధం కావాలి. దీనికి ఎల్లపుడూ ప్రభుత్వ సహకారం ఉంటుంది" అని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అధికారులు వారి ఆలోచనలను, ప్రణాళికలను ఉప ముఖ్యమంత్రివర్యుల వద్ద చర్చించారు.

# తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం..

## ఐదుగురు ఏపీ భక్తుల మృతి

అమరావతి,**డిసెంబరు6 ఆంధ్ర ప్రగతి** తమిళనాడులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ఐదు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఐదుగురు అయ్యప్ప భక్తులు ఈ ప్రమాదంలో దుర్మరణం చెందారు. రామనాథపురం జిల్లా సమీపంలో వీరు ప్రయాణిస్తున్న కారును మరో కారు బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. ఏపీకి చెందిన అయ్యప్ప భక్తులు రామేశ్వరం దర్శించుకుని తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. రామనాథపురం జిల్లా కీజక్కరై వద్ద వీరు ప్రయాణిస్తున్న వాహనాన్ని ఎదురుగా వస్తున్న మరో కారు వేగంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు రెండు కార్లు నుజ్జునుజ్జయ్యాయి. సమాచారం ప్రకారం, కారులో ఉన్న ఐదుగురు భక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న కీజక్కరై పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టి, గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. మృతులను విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం కోరపు కొత్తవలస, గజపతినగరం మండలం మరుపల్లి గ్రామ వాసులుగా గుర్తించారు.

# వైజాగ్ వన్డేలో టీమిండియా ఘన విజయం...

**డిసెంబరు6 ఆంధ్ర ప్రగతి**

దక్షిణాఫ్రికాతో జరిగిన నిర్ణయాత్మక మూడో వన్డేలో టీమిండియా జయభేరి మోగించింది. విశాఖపట్నం ఏసీఏ-వీడీసీఏ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో 9 వికెట్ల తేడాతో సఫారీ జట్టును చిత్తు చేసి, మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-1 తేడాతో కైవసం చేసుకుంది. ఈ సిరీస్‌లో తొలి వన్డేలో భారత్ నెగ్గగా, రెండో వన్డేలో దక్షిణాఫ్రికా గెలిచింది. దీంతో ఇరు జట్లకు కీలకంగా మారిన ఆఖరి మ్యాచ్‌లో భారత్ సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించింది.271 పరుగుల లక్ష్యఛేదనలో బరిలోకి దిగిన భారత్‌కు ఓపెనర్లు యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ అద్భుతమైన శుభారంభాన్ని అందించారు. రోహిత్ శర్మ (75) దూకుడుగా ఆడగా, యశస్వి జైస్వాల్ (116 నాటౌట్) అజేయ సెంచరీతో కదం తొక్కాడు. జైస్వాల్ స్కోరులో 12 ఫోర్లు, 2 సిక్సులు ఉన్నాయి. రోహిత్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ (45 బంతుల్లో 65 నాటౌట్) కూడా మెరుపు ఇన్నింగ్స్ ఆడటంతో భారత్ 39.5 ఓవర్లలో కేవలం ఒక వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని సునాయాసంగా ఛేదించింది.అంతకుముందు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న భారత్, దక్షిణాఫ్రికాను 47.5 ఓవర్లలో 270 పరుగులకు ఆలౌట్ చేసింది. సఫారీ జట్టులో ఓపెనర్ క్వింటన్ డి కాక్ (106) సెంచరీతో ఒంటరి పోరాటం చేశాడు. కెప్టెన్ బవుమా (48) ఫర్వాలేదనిపించినా, మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్, ప్రసిద్ధ్ కృష్ణ చెరో నాలుగు వికెట్లతో సఫారీ పతనాన్ని శాసించారు. అర్షదీప్ సింగ్, రవీంద్ర జడేజా చెరో వికెట్ పడగొట్టారు.

# గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్ల పరిశీలన

**(మొదటి పేజీ తరువాయి)**

రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 8,9 వ తేదీల్లో రైజింగ్ గ్లోబల్ సమిట్ జరగనుంది. తెలంగాణను ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చడంతో పాటు రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను అంతర్జాతీయ స్థాయిలో పెంచడమే లక్ష్యంగా ఈ సదస్సును తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. డిసెంబర్ 8 మధ్యాహ్నం ఒంటి గంటకు గ్లోబల్ సమ్మిట్ ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించనున్నారు. తొలి రోజు ముఖ్యమంత్రి, మంత్రుల ప్రసంగాలు ఉంటాయి. మొత్తం 27 సెషన్లు ఉంటాయి. డిసెంబర్ 8న మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల వరకు ప్రసంగాలు ఉంటాయి. మధ్యాహ్నం 2.30గంటలకు రేవంత్ ప్రసంగించనున్నారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి పలు రంగాలపై చర్చ జరుగుతుంది. 3 గంటల నుంచి 4 గంటల వరకు విద్యుత్ రంగంపై చర్చ ఉంటుంది. సెమీకండక్టర్లు, గ్రీన్ ఎర్జీ , ఎరోస్పేస్ ఎడ్యుకేషన్ పై చర్చ జరుగుతుంది. సాయంత్రం 6గంటలకు సమ్మిట్ ముగుస్తుంది. డిసెంబర్ 9వ తేదీ ఉదయం 10 గంటలకు సమ్మిట్ ప్రారంభం అవుతుంది. సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంది.

---------

# యువతను దోచుకుంటున్నారు

**విద్యావ్యవస్థ నాశనం అవుతున్నాయి**

**నాశనం అవుతుంటే చూస్తూ ఊరుకోం**

**ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు**

**అకడమిక్ కన్సల్టెంట్ల నియామకాలపై స్టే**

అమరావతి,**డిసెంబరు6 ఆంధ్ర ప్రగతి** తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అకడమిక్ కన్సల్టెంట్ల తాత్కాలిక నియామకాలపై ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. యువతను దోచుకుంటున్నారని, విద్యావ్యవస్థ నాశనం అవుతుంటే చూస్తూ ఊరుకోబోమని ఘాటుగా స్పందించింది. ఈ నియామకాలపై హైకోర్టు స్టే విధించింది. రిజర్వేషన్ నిబంధనలు పాటించట్లేదని, చట్టంలో లేని పోస్టులను భర్తీ చేస్తున్నారని కోర్టు పేర్కొంది. ఈ మేరకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం (ఎస్వీయూ)లో అకడమిక్ కన్సల్టెంట్ల నియామకం (2025-26)పై కీలక వ్యాఖ్యలు చేసింది. ఒప్పంద, పొరుగు సేవల విధానంలో తాత్కాలికంగా పోస్టులు భర్తీ చేయడాన్ని న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథ శర్మతో కూడిన ధర్మాసనం తప్పుబట్టింది. విద్యాసంస్థలను అడ్డాకూలీల కేంద్రాలుగా మార్చడాన్ని, విద్యావ్యవస్థ నాశనం అవుతుంటే చూస్తూ ఊరుకోబోమని ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఈ నియామకాలపై హైకోర్టు స్టే విధించింది. ఈ నియామకాల విషయంలో పూర్తి వివరాలతో కోర్టులో కౌంటర్ వేయాలని ప్రభుత్వం, ఎస్వీయూ అధికారులను ఆదేశించింది ధర్మాసనం. తాత్కాలిక నియామకాలతో యువతను దోచుకుంటున్నారని, నిరుద్యోగుల పరిస్థితి ఏమిటని హైకోర్టు ప్రశ్నించింది. నాణ్యమైన విద్య పొందడం విద్యార్థుల హక్కు అని, అకడమిక్ కన్సల్టెంట్ పోస్టులు చట్టంలో లేవని పేర్కొంది. విభాగాల వారీగా పోస్టుల భర్తీలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని, ఆ విధానాన్ని పాటించట్లేదని వ్యాఖ్యానించింది.

# ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో వైసీపీ నేతలకు ఎదురుదెబ్బ

**చెవిరెడ్డి భాస్కరరెడ్డి సహా నలుగురి బెయిల్ పిటిషన్ల కొట్టివేత**

**నిందితులకు డిసెంబర్ 19 వరకు రిమాండ్ పొడిగించిన ఏసీబీ కోర్టు**

**దర్యాప్తు దశలో బెయిల్ ఇస్తే కేసు ప్రభావితమవుతుందని ప్రాసిక్యూషన్ వాదన**



అమరావతి,**డిసెంబరు6 ఆంధ్ర ప్రగతి**

ఏపీ మద్యం కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డికి న్యాయస్థానంలో మరోసారి నిరాశే ఎదురైంది. ఆయనతో పాటు మరో ముగ్గురు నిందితులు దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్లను విజయవాడ ఏసీబీ కోర్టు తోసిపుచ్చింది. అదే సమయంలో వీరి జ్యుడీషియల్ రిమాండ్‌ను ఈ నెల 19వ తేదీ వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. చెవిరెడ్డి భాస్కరరెడ్డి, వెంకటేశ్ నాయుడు, బాలాజీ కుమార్ యాదవ్, నవీన్ కృష్ణలు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లపై న్యాయాధికారి భాస్కరరావు విచారణ చేపట్టారు. ఈ దశలో నిందితులకు బెయిల్ మంజూరు చేస్తే దర్యాప్తుపై ప్రభావం పడుతుందని ప్రాసిక్యూషన్ తరఫున జేడీ రాజేంద్రప్రసాద్ వాదనలు వినిపించారు. నిందితుల పాత్రపై లోతుగా విచారణ జరుపుతున్నామని, కీలక ఆధారాలు సేకరించాల్సి ఉందని కోర్టుకు తెలిపారు. ఈ వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం, బెయిల్ పిటిషన్లను కొట్టివేస్తున్నట్లు ప్రకటించింది.అలానే, నిందితుల రిమాండ్ గడువు ముగియడంతో పోలీసులు వారిని విజయవాడ, గుంటూరు జైళ్ల నుంచి కోర్టులో హాజరుపరిచారు. ప్రాసిక్యూషన్ అభ్యర్థన మేరకు వారికి డిసెంబర్ 19 వరకు రిమాండ్ పొడిగిస్తూ జడ్జి ఉత్తర్వులిచ్చారు. అనంతరం వారిని తిరిగి కారాగారాలకు తరలించారు. ఇదే కేసులో బెయిల్‌పై ఉన్న ఎంపీ మిథున్‌రెడ్డి, పైలా దిలీప్ కోర్టుకు హాజరు కాలేదు. వారి తరఫు న్యాయవాదులు గైర్హాజరు పిటిషన్ వేశారు.

ఇదే కేసులో మనీ రూటింగ్ ఆరోపణలతో అరెస్టయిన రోణక్ కుమార్‌కు జైల్లో ఇంటి భోజనం, దోమతెర ఏర్పాటు చేయాలని ఆయన తరఫు న్యాయవాది కోరారు. దీనిపై ప్రత్యేకంగా పిటిషన్ దాఖలు చేయాలని సూచించిన న్యాయమూర్తి, విచారణను సోమవారానికి వాయిదా వేశారు.

# త్రిసాయుధ దళాల సేవలు ప్రశంసనీయం.

## - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 06:**త్రిసాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని, శనివారం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తన వంతు విరాళాన్ని అందిస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశ రక్షణలో త్రిసాయుధ దళాల త్యాగాలు, సేవలు సమానతరహా లేనివి అని, వారి కృషి దేశ ప్రజలకు ఎల్లప్పుడూ గర్వకారణమని పేర్కొన్నారు. మాజీ సైనికుల సేవలు దేశ భద్రతా వ్యవస్థలో అత్యంత కీలకమని ప్రత్యేకంగా అభినందించారు.త్రిసాయుధ దళాల సంక్షేమార్థం ఏర్పాటు చేసిన ప్రత్యేక నిధికి విరాళాలు అందిస్తున్న ప్రజలందరికీ కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. సేవా భావంతో ముందుకు వస్తున్న ప్రజల సహకారం ప్రశంసనీయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఎస్.ఆర్. రత్న రూత్, సూపరింటెండెంట్ మహేంద్రమ్మ, సిబ్బంది రఫిక్ అహ్మద్, పుష్పలత, క్యామరిన్‌తో పాటు పలువురు మాజీ సైనికులు పాల్గొన్నారు. ప్రజల విరాళాలతో ఈ కార్యక్రమం విజయవంతంగా సాగింది.

# స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించండి.

## - జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 06:**
నల్లి, ఇతర కీటకాల ద్వారా సంక్రమించే స్క్రబ్ టైపస్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రాపిడ్ రెస్పాన్స్ బృందాలను ఆదేశించారు. శనివారం కలెక్టర్ చాంబర్ లో స్క్రబ్ టైపస్ వ్యాధి నియంత్రణపై వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ మల్లీశ్వరి డిఎంహెచ్వో వెంకటరమణ రాపిడ్ రెస్పాన్స్ టీం సభ్యులు శ్రీనివాసరావు రవీంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో స్క్రబ్ టైఫస్ కేసులు నమోదు కాకుండా గ్రామ ప్రజలను అప్రమత్తం చేస్తూ అవగాహన కల్పించాలని వైద్యాధికారులను ఆదేశించారు. జ్వరం లక్షణాలు కనబడిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించేలా జిల్లా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. స్క్రబ్ టైఫస్ అని పిలిచే ఈ వ్యాధి చిగ్గర్ అనే చిన్న పురుగు కాటు వల్ల వస్తుందని, ముఖ్యంగా పొలాలు, గడ్డి ప్రదేశాలు, పొదలు, పశువుల కాటిళ్లు వంటి ప్రాంతాల్లో ఈ పురుగులు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని డాక్టర్లు కలెక్టర్ కు నివేదించారు. తెలిపారు. చిగ్గర్ కాటు వేసిన ప్రదేశంలో నల్లని మచ్చ (ఎస్కార్) కనిపించడం ఈ వ్యాధికి ప్రత్యేక లక్షణమన్నారు. 5 రోజులకుపైగా జ్వరం, తలనొప్పి, శరీర నొప్పులు, బలహీనత, శ్వాసలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తే స్క్రబ్ టైఫస్ అనుమానం కలుగుతుందని, రక్త పరీక్ష ద్వారా ఈ వ్యాధిని నిర్ధారించవచ్చని తెలిపారు.

ఈ వ్యాధి పూర్తిగా నయమయ్యేలా ప్రభుత్వ ఆసుపత్రుల్లో డాక్సీసైక్లిన్ లేదా అజీథ్రోమైసిన్ వంటివి వైద్యుల పర్యవేక్షణలో అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ చెప్పారు. వ్యాధి నివారణలో ప్రజల పాత్ర ఎంతో ముఖ్యమైనందున ప్రజల్లో విస్తృత అవగాహన తీసుకురావాలన్నారు. పొలాలు, గడ్డి ప్రాంతాలకు వెళ్లేటప్పుడు పూర్తిచేతుల చొక్కాలు, పూర్తి ప్యాంట్లు, మూసివున్న బూట్లు ధరించి జాగ్రత్తలు పాటించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో నేలపై కూర్చోవడం తప్పనిసరి అయితే గుడ్డ లేదా పరుపు ఉపయోగించాలని, ఇళ్ల చుట్టూ గడ్డి, పొదలు తొలగించి శుభ్రతను కాపాడాలన్నారు. అలాగే గ్రామ పరిసరాల్లో మైట్ నివాసాలను తగ్గించేందుకు అవసరమైన చోట కీటకనాశకాలు ఉపయోగించాలని సూచించారు. స్క్రబ్ టైఫస్ వ్యక్తి నుంచి వ్యక్తికి పాకదని, ఇది పూర్తిగా చిగ్గర్ కాటు ద్వారా మాత్రమే వస్తుందని ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. జ్వరం ఎక్కువ రోజులు కొనసాగితే నిర్లక్ష్యం చేయకుండా దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిని వెంటనే సంప్రదించి అవసరమైన చికిత్స పొందేలా ప్రజల్లో అవగాహన తీసుకురావాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు.

# రెడ్ క్రాస్‌ను బలోపేతం చేయాలి.

## జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి రాజకుమారి గణియా.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 6:**
జిల్లాలో రక్త కొరత రాకుండా రక్తదానంపై అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి కమిటీ సభ్యులను సూచించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా కమిటీ నూతన సమావేశం జిల్లా రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ (కేసీ కెనాల్ కాంపౌండ్) లో జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షురాలు రాజకుమారి గణియా అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో రక్త కొరత రాకుండా రక్తదానంపై అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించడంతో పాటు ఎక్కువ సంఖ్యలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. జిల్లాలోని ప్రతి పాఠశాలలో జూనియర్ రెడ్ క్రాస్ యూనిట్లను, ప్రతి కళాశాలలో యూత్ రెడ్ క్రాస్ బృందాలను ఏర్పాటు చేసి దాదాపు లక్ష మంది విద్యార్థులను రెడ్ క్రాస్ సభ్యులుగా నమోదు



చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు వివిధ సామాజిక అంశాలపై శిక్షణ ఇచ్చి రెడ్ క్రాస్ కార్యకలాపాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలా చర్యలు తీసుకోవాలని సూచించారు.భవిష్యత్తులో విపత్కర పరిస్థితుల్లో సేవలందించేందుకు రెడ్ క్రాస్ వాలంటీర్ సైన్యాన్ని సిద్ధం చేయాలని, వైద్యుల సహకారంతో చెంచు గిరిజన ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించేందుకు



చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే రెడ్ క్రాస్ సభ్యత్వాలను విస్తృతంగా పెంచాల్సిన అవసరాన్ని ఆమె వివరించారు. ఈ సమావేశంలో చైర్మన్ దస్తగిరి పర్ల, వైస్ చైర్మన్ డాక్టర్ మమతా రెడ్డి, కోశాధికారి నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు డాక్టర్ నిషితా రెడ్డి, డాక్టర్ అరుణకుమారి, ఉస్మాన్ భాషా, పేరు సోముల నరసింహమూర్తి, తెలకపల్లి రాధాకృష్ణ, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల ఆర్టీవో కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కు ఘన నివాళి..!



**ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 6:**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకుని నంద్యాల ఆర్టీవో జిల్లా కార్యాలయంలో శనివారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఒక నిమిషం మౌనం పాటించి, ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అందరికీ సమాన




విద్య, ఆరోగ్యం, ఉపాధి, రక్షణ, నివాసం, భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత అని కొనియాడారు. సమ సమాజ నిర్మాణంలో బాబాసాహెబ్ చేసిన కృషికి గుర్తింపుగా ప్రపంచ దేశాలు, ఐక్యరాజ్య సమితి సైతం ఆయన్ను "సింబల్ ఆఫ్ నాలెడ్జ్"గా గుర్తించాయని తెలిపారు. అలాగే డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ప్రజల కొరకు పాటుపడిన కృషిని స్మరిస్తూ, కులాల మతాల మధ్య విభేదాలు లేకుండా మనమంతా ఒకటే ప్రజలంతా ఒకటే అని చాటి చెప్పిన మహనీయుని గురించి తలుచుకుంటూ ఆయన రచించిన రాజ్యాంగం వలన ఈరోజు మనమంతా జీవిస్తున్నామన్నారు. భారతదేశంలోని ప్రజలందరూ ఆత్మగౌరవంతో బ్రతుకుతున్నారంటే అది అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలన అని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# జిపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా శాంతిరాం హాస్పిటల్ ఎండి రఘురాం జన్మదిన వేడుకలు.





## జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజు నాయక్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 06:**
అనాధ పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, నాగరాజు నాయక్, గౌరవ అధ్యక్షుడు నగేష్ నాయక్ రాయలసీమ జిల్లా అధ్యక్షుడు రవీంద్ర నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు స్వామి నాయక్, యువజన నాయకులు సురేష్ నాయక్ జిపిఎస్ నాయకులు
శనివారం నంద్యాల పట్టణంలో ఎస్ఆర్బిసి పర్యవర్తన లైఫ్ సెంటర్ నందు అనాధ పిల్లలకు, ఎయిడ్స్ బాధిత పిల్లలకు గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం అనాధ పిల్లలతో కలిసి శాంతిరాం విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ రఘురాం గారి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.
ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ
ఎంతోమంది నిరుపేద ప్రజలకే కాకుండా గిరిజనులకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తూ, దూర ప్రాంతాల నుండి వచ్చే రోగులకు చికిత్స అందిస్తున్న హాస్పిటల్ శాంతిరాం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో బెడ్లు దొరకని పరిస్థితుల్లో ఆపద్బాంధవుడిలా ఆదుకోవడమే కాకుండా ప్రాణాలను కాపాడిన గొప్ప వ్యక్తి డైరెక్టర్ రఘురాం అని అన్నారు. తండాల్లో గ్రామాల్లో శాంతిరాం, మెడికల్ హాస్పిటల్ తరఫున బస్సు సౌకర్యం కల్పించి నేరుగా రోగులకు హాస్పిటల్కు తీసుకొచ్చి మెరుగైన చికిత్స అందిస్తున్నారాన్నారు. నిరుపేద గిరిజనులకు 30 నుండి 50% రాయితీ కల్పిస్తూ ఆదుకుంటున్నారన్నారు.
రఘురాం జన్మదినం సందర్భంగా జిపిఎస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా వివిధ సేవా కార్యక్రమాలతో వృద్ధులకు వితంతువులకు, పేద పిల్లలకు అన్నదానం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజా సమాఖ్య నేతలు, రాష్ట్ర కార్యదర్శి రవి నాయక్, రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు రవీంద్ర నాయక్, గౌరవ అధ్యక్షుడు నగేష్ నాయక్, టిడిపి ఎస్టీ సెల్ నాయకులు నాగరాజు నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు స్వామి నాయక్, యువజన విభాగ ఉపాధ్యక్షులు సురేష్ నాయక్,తదితరులు అనాధ పిల్లలు, ఎయిడ్స్ బాదిత పిల్లలు పాల్గొన్నారు.

# భారతదేశంలోని అన్ని జిల్లా కేంద్రాలలో కాన్సర్ వ్యాధి గుర్తింపు, నివారణకు చర్యలు.

### ఏపీ లోని వాల్మీకి బోయ కులస్థులను ఎస్. టీ జాబితాలో చేర్చాలని రెండు ప్రయివేట్ బిల్లులు లోక్ సభలో పెట్టిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

### లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రవేశపెట్టిన ప్రవేటు బిల్లుకు లోక్ సభ స్పీకర్ అనుమతి.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా డిసెంబర్ 06:**
సెంట్రల్ ఇన్ ట్యూట్ ఆఫ్ కాన్సర్ డీటేక్షన్ అండ్ ప్రీవెన్షన్ స్థాపన కోసం శనివారం లోక్ సభలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రవేటు బిల్లును ప్రవేశపెట్టడానికి లోక్ సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లాను అనుమతి కోరగా అనుమతి లభించింది.
ఈ సందర్భంగా లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నంద్యాలలో జిల్లా కేంద్రంతో పాటు భారతదేశం అంతటా ఉన్న అన్ని జిల్లాల్లో కేంద్రాలతో క్యాన్సర్ గుర్తించడం, నిరోధించడం. క్యాన్సర్ ను ముందుగానే గుర్తించడం గురించి అవగాహన కల్పించడానికి, క్యాన్సర్ స్క్రీనింగ్, గుర్తింపు, నివారణను సరసమైన నిర్ణయం తీసుకురావడానికి వాటికి సంబంధించిన విషయాల కోసం అనుమతి ఇవ్వాలని కోరారు.
అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో షెడ్యూల్డ్ తెగలుగా వాల్మీకి బోయలను చేర్చడానికి, దానితో అనుసంధానించబడిన విషయాల కోసం రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టడానికి తాను అనుమతి కోరుతున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లాను కోరారు.
లోక్ సభ స్పీకర్ అనుమతి ఇస్తూ అనుకూలంగా వచ్చిన సభ్యులు. వ్యతిరేకత వ్యక్తం చేయని సభ్యులు. నా అభిప్రాయం ప్రకారం, అవును అనే దానికి అనుకూలంగా నిర్ణయం తీసుకోబడిందని లోక్ సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా అవును అనే దానికి అనుకూలంగా, అనుమతి ఇవ్వబడిందని ప్రకటించారు.

# క్రిస్మస్ వేడుకలకు మంత్రి ఎన్ఎండి. ఫరూక్ కు ఆహ్వానం.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల డిశంబర్ 06:**
నంద్యాల: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని నంద్యాల పట్టణంలో డిసెంబర్ 18 వ తేదీ సాయంత్రం 6:00 గంటల నుండి ఎస్పీజీ గ్రౌండ్స్ నందు జరుగు కల్వరి గ్రాండ్ క్రిస్మస్ వేడుకలకు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖా మంత్రి ఎన్ఎండి. ఫరూక్ ని , నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ని కల్వరి టెంపుల్ ప్రతినిధులు ఈరోజు నంద్యాలలోని వారి క్యాంపు



కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. కల్వరి టెంపుల్ వ్యవస్థాపకులు డా. పి. సతీష్ కుమార్



అధ్యక్షతన జరిగే ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని, ఎన్ఎండి ఫిరోజ్ ని ఆహ్వానించడం జరిగిందని ప్రతినిధులు తెలియజేశారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘన నివాళి.



**ఆంధ్ర ప్రగతి కోవెలకుంట్ల డిసెంబర్ 06:** కోయిలకుంట్ల పట్టణంలో జమ్మలమడుగు సర్కిల్ నందు బి ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు కరీం భాషా ,సిపిఎం పార్టీ జిల్లా నాయకులు సుధాకర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ,రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా ఆయన సాధించిన హక్కులను కాపాడుకుందాం అని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని రద్దు చేసే ఆలోచనలు ఉందని దానిని వెంటనే విరమించుకోవాలని లేకుంటే పోరాటాలు నిర్వహించాలని, ప్రస్తుతం దళితులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా అందరూ ఏకతాటిగా ఉండాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దళితులపైన దాడులు ఎక్కువ అయ్యాయని వారు తెలిపారు. ఎన్నికల ముందు దళితుల ఓట్ల కోసం పొగడడం అధికారం వచ్చాక దాడులకు పాల్పడుతున్నారని వారన్నారు. కాబట్టి అంబేద్కర్ ఆశయ సిద్ధాంతాల కోసం మనమంతా ఏకం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కత్తి ఓబులేసు మరియు ప్రజా సంఘం నాయకులు రాములమ్మ రంగమ్మ ఓవయ్య, దిబ్బరాజు ,కిరణ్ ,బుజ్జి, చక్రవర్తి, బాలయ్య, ఎగ్గోని ,ఓబులేసు ,ప్రమీల, మురళి, శేఖరు తదితరులు పాల్గొన్నారు.

## రజక ఆకాంక్ష సభ -5 ను విజయవంతం చేయండి.

### - రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 06:** నంద్యాల నేషనల్ పీజీ కళాశాలలో జిల్లా రజక సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నంద్యాలలో ఈ నెల 28 వ తేదీన జరిగే రజక ఆకాంక్ష సభ–5ను నిర్వహిస్తున్నామని అందుకే జిల్లాకు సంబంధించిన 7 నియోజకవర్గ రజక నాయకులకు నేడు ఆహ్వానం పలికామని, నియోజకవర్గ, మండల రజక నాయకుల సూచనల మేరకు ప్రణాళికను సిద్ధం చేసుకున్నామని రజక ఆకాంక్ష సభ -5 ను రజక సంఘం కార్యకర్తలు, నాయకులు , రజక మహిళలు అందరూ పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుకుమాంబ కుమారి, నంద్యాల రజక సేవా సంఘం అధ్యక్షులు నాగరాజు, గౌరవ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, యాలూరు సుబ్రమణ్యం, సి వెంకటేశ్వర్లు, రైల్వే శ్రీనివాసులు, గోవిందు, నాగన్న, అడ్వకేట్ లోకేష్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

### పోతిరెడ్డిపాడు -బనకచర్ల కాంప్లెక్స్

## అసలు లక్ష్యం దిశగా చర్యలు తీసుకోవాలి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 06:** రాయలసీమ సాగునీటి అవసరాల కోసం కీలకంగా నిర్మించిన పోతిరెడ్డిపాడు %–% బనకచర్ల కాంప్లెక్స్ అసలు లక్ష్యానికి విరుద్ధంగా నడుస్తున్న నేపథ్యంలో.. దీన్ని సక్రమ దిశగా నడిపించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా కు విజ్ఞప్తి చేశారు. శనివారం నాడు సమితి కార్యవర్గ సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ గారిని కలిసి, బనకచర్ల కాంప్లెక్స్ నుండి కృష్ణాజలాల పంపిణీకి సంబంధించిన సంక్షిప్త నోటును అందజేశారు. ఈ సందర్భంగా బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ కాంప్లెక్స్ నుండి రాయలసీమకు నీరు అందించాల్సిన వ్యవస్థ పూర్తిగా దారితప్పిన విషయాన్ని సవివరంగా ఆయన కలెక్టర్ కువివరించారు. కృష్ణా జలాలను రాయలసీమ పంటపొలాలకు అందించాల్సిన ప్రాజెక్టుల నిర్మాణ, నిర్వహణలను అలక్ష్యం చేయడం వల్ల, బనకచర్ల కాంప్లెక్స్ కుందూనదిలోకి జలాలను మళ్లించే వ్యవస్థలుగా మారిపోయిన విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి 44,000 క్యూసెక్కులను తీసుకొని 30 రోజుల్లో 120 టిఎంసీల నీటిని రాయలసీమ ప్రాజెక్టులైన ఎస్ఆర్బిసి, తెలుగుగంగ, గాలేరునగరి, మైలవరం, పైడిపాలెం, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల ద్వారా 8 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించడానికి అవసరమైన ప్రధాన కాలువలలో ఉన్న అడ్డంకుల తొలగింపు, పంటకాలువల నిర్మాణాలను ప్రాధాన్యతతో చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. రాయలసీమ ప్రాజెక్టులకు సక్రమంగా నీరు అందించడానికి అవసరమైన చర్యలపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి పంపిస్తానని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు యర్రం శంకర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి నిట్టూరు సుధాకర్ రావు, సభ్యులు భాస్కర్ రెడ్డి అడ్వకేట్ అసదుల్లా మియా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహిళలకు స్ఫూర్తి ప్రధాత.




**ఆంధ్ర ప్రగతి కర్నూలు డిసెంబర్ 06:** మహిళలకు స్ఫూర్తి ప్రధాత డాక్టర్ బాబాసాహేబ్ అంబేద్కర్ అని యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. ప్రపంచ మేధావి, బహుజనుల ఆరాధ్య దైవం, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69 వ వర్ధంతి కర్నూలు జిల్లా మద్దూరు నగరు నందు గల యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి బాబాసాహేబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ హిందూకోడ్ బిల్లు ద్వారా సమాజంలో మహిళకు సముచిత స్థానం కల్పించేందుకు సమాన హక్కులు కల్పించేందుకు అంబేద్కర్ గారు చేసిన కృషి మరువలేనిదని, హిందూ కోడ్ బిల్లు ద్వారా మహిళలకు స్ఫూర్తి ప్రధాతగా చరిత్రలోనే కాకుండా మహిళల జీవితాలలో కూడా చెరగని ముద్ర వేసుకున్న మహోన్నత వ్యక్తి ఆదర్శనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆమె అన్నారు.

## సీఎం ఇంద్రధనస్సు పథకాలు దివ్యాంగుల అభివృద్ధికి దోహదం చేస్తాయి.

### మంత్రి ఎన్ ఎండి.ఫరూక్. -మంత్రి ఫరూక్ ను క్యాంపు కార్యాలయంలో కలిసి ధన్యవాదాలు తెలిపిన నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ డిసెంబర్ 06:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దివ్యాంగుల సంక్షేమం, అభివృద్ధి కోసం ఇంద్రధనస్సు పేరుతో దివ్యాంగులకు ప్రత్యేక పథకాలు ప్రకటించిన నేపథ్యంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, అధ్యక్షులు ఎం.పీ.వి.రమణయ్య రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. మంత్రి ఫరూక్ ను సంఘం ప్రతినిధులు శాలువాతో సత్కరించి కూటమి ప్రభుత్వ దివ్యాంగుల పథకాలకు హర్షం ప్రకటించారు. సంఘం ప్రతినిధులకు మంత్రి మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రకటించిన దివ్యాంగుల ఇంద్రధనస్సు పథకాలు రాష్ట్రంలో దివ్యాంగుల అభివృద్ధికి దోహదం చేస్తాయని అన్నారు. దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం,సబ్సిడీ రుణాలు పునరుద్ధరించడం,ప్రత్యేక కళాశాలలు, క్రీడా ప్రాంగణాలు నిర్మించడం, దివ్యాంగ భవనాలు ఏర్పాటు చేయడం, స్థానిక సంస్థలు, పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ లో దివ్యాంగులకు నామినేటెడ్ విధానంలో ప్రాతినిధ్యం కల్పించడం దివ్యాంగుల భవిష్యత్తు పట్ల కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలుస్తాయన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పెన్షన్ దివ్యాంగులకు మూడువేల నుండి ఆరు వేలకుకు పెంచిన విషయం గుర్తు చేశారు. టిడ్కో గృహాలలో గ్రౌండ్ ఫ్లోర్ లో దివ్యాంగులకు ఇల్లు కేటాయిస్తామని,దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దివ్యాంగుల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. డాక్టర్ రవి కృష్ణ, రమణయ్య మాట్లాడుతూ నంద్యాల జిల్లాగా ఏర్పడినప్పటికీ, దివ్యాంగుల శాఖ కార్యాలయం కర్నూలు ఉమ్మడి జిల్లాకు కలిపి ఒకటే కర్నూలులో ఉన్నదని, నంద్యాలలో జిల్లా దివ్యాంగుల శాఖ కార్యాలయం ఏర్పాటు చేసి అధికారులను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి కృష్ణ, రమణయ్య లతోపాటు సంఘం ప్రతినిధులు హనీ ఖాన్, కరీముల్లా, లయన్స్ క్లబ్ సభ్యులు వాసు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## జి.ఎస్.ఆర్ హాస్పిటల్ డాక్టర్ ముహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో బి.ఎం.డి పరీక్షా శిబిరం.

### ఎముకల ధృవత్వం,వాటి సాంధ్రత పరీక్షలు ఏర్పాటు.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ డిసెంబర్ 06:** పట్టణంలోని స్థానిక పద్మావతి నగర్ లో జి.ఎస్.ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో పేద మధ్యతరగతి ప్రజలకు డాక్టర్ మొహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో బిఎండి ఉచితపరీక్ష శిబిరం ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలు సాధారణంగా చేయించాలంటే దాదాపు 1800 వందల రూపాయలు ఖరీదుతో కూడుకున్న పరీక్ష కాని నంద్యాల నియోజవర్గం ప్రజలకు ఉచితంగా చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు సందర్భంగా నంద్యాల పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల పరిసర ప్రాంత ప్రజలందరూ కూడా ఉచితంగా నిర్వహిస్తున్న ఈ పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ పరీక్షలు ఎముకల సాంద్రతతో పాటు ధృడత్వం అందుకు సంబంధించిన ముందస్తు సమాచారం తెలుసుకొని భవిష్యత్తులో ఎముకలకు సంబంధించిన జాగ్రత్తలు పాటిస్తూ ప్రజలందరూ సురక్షితంగా ఉండాలని తద్వారా మన నంద్యాల ప్రజలకు మేలు జరగాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలను నంద్యాల మరియు పరిసర ప్రాంత ప్రజలు ఉపయోగించుకోవాలని డాక్టర్ మొహమ్మద్ రఫీ తో పాటు ప్రభుత్వ సీనియర్ వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ మరియు డాక్టర్ ఆరిఫా భాను ప్రజలను ఉద్దేశించి కోరారు.

## మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణాన్ని పూర్తి చేసి ఆవిష్కరిస్తాం.

### - నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి.ఫిరోజ్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ డిసెంబర్ 06:** ప్రపంచ మేధావి, భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందర్భంగా నంద్యాల పట్టణంలోని బొమ్మలసత్రం నందు అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా సంస్మరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎమ్.డి. ఫిరోజ్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎన్ ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ సమానత్వం, స్వాభిమానం, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి వర్గం, ముఖ్యంగా పేదలు, వెనుకబడిన వర్గాలకు విద్య,వైద్యం, ఉపాధి, రాజకీయ హక్కులు, గౌరవం అందించడంలో అంబేద్కర్ చేసిన సేవలు అపారమని కొనియాడారు. అంబేద్కర్ ఆలోచనలు, విలువలు భావీ తరాలకు చేరవేయడం ప్రతి భారతీయుడి బాధ్యతని,అంబేద్కర్ చూపిన మార్గం సమానత్వం,సర్వ సమాజ అభివృద్ధికి దారి చూపుతుందని మన దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు రాజ్యాంగం గొప్ప రక్షణ కవచమని పేర్కొన్నారు. అదే విధంగా అంబేద్కర్ జ్ఞాపకార్థం నూతనంగా నంద్యాల మున్సిపల్ కార్యాలయ అవరణలో విగ్రహ ఏర్పాటుకు పనులు ప్రారంభించామని, త్వరలోనే నూతన అంబేద్కర్ విగ్రహాన్ని అత్యంత వైభవంగా ఆవిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మనియార్ ఖలీల్, సగర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పరి సురేష్, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ దస్తగిరి, టీడీపీ నాయకులు కొండా శ్రీను, నాగేశ్వర రావు, జోసెఫ్, బుగ్గా రాముడు,జార్జి, భాస్కర్,ఎబినైజర్,ముత్యాల ప్రభాకర్, గోవిందా నాయుడు, మల్లికార్జున, అడ్వాకెట్ బాలస్వామి, రామచంద్రుడు,దళిత, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘ నాయకులు, న్యాయవాదులు మరియు స్థానిక ప్రజలు పాల్గొని ఘనంగా నివాళులార్పించారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా 63వ హెూంగార్డు వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు.

**నైపుణ్యతను పెంచుకోని పోలీసులకు దీటుగా విధి నిర్వహణ చేస్తున్నారు మీ సేవలు అభినందనీయం.**

**హెూంగార్డ్స్ సంక్షేమానికి అన్నివేళలా అండగా ఉంటూ నా వంతు కృషి. -జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్.**









**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ డిసెంబర్ 06:**
శనివారం నాడు ఉదయం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయం నందు 63 వ హెూంగార్డ్స్ హెూంగార్డు వ్యవస్థాపక దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షొరాణ్ పాల్గొని హెూంగార్డు నుండి గౌరవ వందనం స్వీకరించారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పి గారు మాట్లాడుతూ "పోలీస్ శాఖలో నిస్వార్ధ సేవయే మా దృఢ నిశ్చయము అనే ఉదేశ్యముతో నిష్కామ సేవ చేస్తున్నా హెూంగార్డలందరికి నా అభినందనలు.సమాజసేవలో, శాంతి భద్రతలు పరిరక్షించుటలో పోలిసులతో కలిసి పని చెయ్యడం గొప్పదని,పోలీసు సిబ్బందితో పోలిస్తే హెూంగార్డులకు సౌకర్యాలు తక్కువ ఉన్నా కూడా కొన్ని సంధర్భాలలో వారి కంటే ఎక్కువ సేవ చేస్తున్నారు. ఈ విషయంలో నంద్యాల జిల్లా పోలీస్ శాఖ తరపున హెూంగార్డులకు అభినందనలు తెలిపారు. బ్రిటిష్ పాలన నుండి దేశం అప్పుడే విముక్తి పొంది ఉన్న తరుణములో ప్రజలకు అందుబాటులో ఉంటూ రక్షణ కల్పిస్తూ సమాజములో చలరేగే అలజడులను శాంతియుతంగా అదుపు చేసేందుకు ఇతర సేవలు అందించేందుకు అనువుగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛంద సేవ సంస్థలు ఏర్పాటు చేసుకోవాలని 1959 మార్చి నెలలో కేంద్ర కేబినేట్ మరియు హెూం మంత్రిత్వ శాఖ సిఫార్సు చేయటము జరిగింది.
1962 చైనా యుద్ధానంతరము ఫీల్డ్ మార్షల్ శ్రీ జనరల్ కరియప్ప సలహా మేరకు స్వచ్ఛంద సేవ బృందాలను హెూంగార్డ్స్ గా గుర్తించాలని దేశ వ్యాప్తంగా అదే పేరుతో పని చేయించుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. అలా 1963 లో హెూంగార్డ్స్ ఆర్గనైజేషన్ మొట్టమొదట ఆంధ్రప్రదేశ్ లో ప్రారంభించబడింది.
నంద్యాల జిల్లాలో మొత్తం 397 మంది హెూంగార్డ్స్ చట్టం %ు% శాంతి భద్రతల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, క్రైమ్ కంట్రోల్, డ్రైవర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, వివిధ కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, దేవస్థాన భద్రత, తదితర సాంకేతిక కేటగిరీల్లో విధులు నిర్వహిస్తున్నారు.
క్రింది సంస్థల్లో 97 మంది హెూం గార్డ్స్ డిప్యూటేషన్లో మొత్తం సేవలందిస్తున్నారు:
శ్రీశైలం దేవస్థానం %–% 40 మంది.
అహెూబిలం దేవస్థానం – 10 మంది.
మహానంది దేవస్థానం %–% 03 మంది.
అగ్నిమాపక శాఖ – 16 మంది.
ఉపజైళ్లు – 05 మంది.
ఆర్టీఓ – 10 మంది.
సెంట్రల్ వేర్ హౌస్ 03 మంది.
ప్రసార్ భారతి 03 మంది.
అగ్ని ప్రమాదాలు, వరదలు, అంటువ్యాధులు వంటి అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు విధులు నిర్వహించటం, మత సామరస్యాని కాపాడటం, ఆర్థిక, సామజిక, సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొనడం, ఇవ్వని హెూంగార్డ్స్ విధులే. అలాగే మన నంద్యాల పరిధిలో జరుగుతున వి.వి.ఐ.పి., కార్తీకమాసం,ఎలక్షన్ బందోబస్తూ, ఇతర ప్రభుత్వ కార్యక్రమ బందోబస్తూ విధులు నిర్వహించుచున్నారు అందుకే ప్రభుత్వము వారు వీరి సేవలను గుర్తించి వారికీ డ్యూటీ అలవెన్సు కూడా పెంచడము జరిగిందని తెలియజేశారు.
అనంతరం ఈ సంవత్సర కాలంలో పలు విభాగాలలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన హెూంగార్డులకు ప్రశంసా పత్రాలను అందజేయడంతో పాటు వారి పిల్లలు చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను మెరిట్ స్కాలర్షిప్ లను అందజేస్తు జిల్లా ఎస్పీ అభినందించారు.
పోలీస్ శాఖ చేపట్టిన అన్ని సంక్షేమ కార్యక్రమాలలో పోలీసులతో సమానంగా తమకు సమున్నత స్థానం కల్పిస్తున్న జిల్లా ఎస్పీ గారికి హెూంగార్డ్స్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పి ఎం. జావళి ఐపీఎస్, ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్, ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్, ఏ ఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు బాబు,మంజునాథ్, సురేష్ బాబు ఆర్ఎస్ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.





## ఆర్జీఎం లో అంతర్జాతీయ స్థాయి ఇండోర్ బ్యాడ్మింటన్ స్టేడియం ప్రారంభం.

**స్టేడియం ను ప్రారంభించిన అర్జున అవార్డు గ్రహీత చేతన్ ఆనంద్.**





**ఆంధ్ర ప్రగతి పాణ్యం, డిసెంబరు 06:** పాణ్యం మండలం ఆర్జీయమ్ ఇంజనీరింగ్ కళాశాల లో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం ను ప్రఖ్యాత భారత బ్యాడ్మింటన్ ఆటగాడు, అర్జున అవార్డు గ్రహీత, మాజీ జాతీయ ఛాంపియన్ బి. చేతన్ ఆనంద్ శనివారం ప్రారంభించారు. చేతన్ ఆనంద్ 4 సార్లు జాతీయ ఛాంపియన్ గా మరియు 3 సార్లు దక్షిణాసియా క్రీడల పురుషుల సింగిల్స్ ఛాంపియన్, గా కెరీర్లో అత్యుత్తమ ప్రపంచ ర్యాంకింగ్ 10 సాధించి బ్యాడ్మింటన్ లో భారత్ కీర్తి ని చాటి చెప్పిన చేతన్ ఆనంద్ ఒలింపిక్స్ మరియు ప్రపంచ ఛాంపియన్షిప్లతో సహా అనేక అంతర్జాతీయ టోర్నమెంట్లలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించాడు ఈ సందర్భంగా చేతన్ ఆనంద్ మాట్లాడుతూ ఆర్జీఎం విద్యాసంస్థలు ఎన్నో వ్యప్రయాసల కోర్చి అంతర్జాతీయ స్థాయిలో ఇండోర్ బ్యాడ్మింటన్ స్టేడియం నిర్మించడం అభినందనీయమని అన్నారు.భవిష్యత్తులో ఈ ప్రాంతం నుంచి జాతీయ స్థాయిలో బ్యాడ్మింటన్ క్రీడాకారులు పుట్టుకొస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ ప్రారంభ కార్యక్రమంలో ఆర్జీఎం విద్యాసంస్థల ఎండిఎం శివరామ్ డీన్ డాక్టర్ డి వి అశోక్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి జయ చంద్ర ప్రసాద్,– శాంతి రాం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సుబ్రమణ్యం, శాంతి రాం ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్,డాక్టర్ సి మధుసూధన చెట్టి, కళాశాల అధ్యాపకులు జెఎన్టీయూ అనంతపూర్ స్థాయిలో బెస్ట్ ఫిజికల్ డైరెక్టర్ అవార్డు గ్రహిత పి వెంకటేష్,శాంతిరామ్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ నుండ ఫిజికల్ డైరెక్టర్లు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన మంత్రి ఎన్.ఎండి. ఫరూక్.

**అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం.-మంత్రి ఎన్ ఎండి.ఫరూక్.**






**ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 06:**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎండి. ఫరూక్ శనివారం నంద్యాలలోని తన క్యాంప్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఎండి. ఫరూక్ మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందరికీ సమాన విద్య, ఆరోగ్యం, ఉపాధి, రక్షణ, నివాసం, భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత అని కొనియాడారు. సమ సమాజ నిర్మాణంలో బాబాసాహెబ్ చేసిన కృషికి గుర్తింపుగా ప్రపంచ దేశాలు, ఐక్యరాజ్య సమితి సైతం ఆయన్ను "సింబల్ ఆఫ్ నాలెడ్జ్"గా గుర్తించాయని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లడానికి తమ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఫరూక్ తెలిపారు . అలాగే డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ప్రజల కొరకు పాటుపడిన కృషిని స్మరిస్తూ. కులాల మతాల మధ్య విభేదాలు లేకుండా మనమంతా ఒకటే ప్రజలంతా ఒకటే అని చాటి చెప్పిన మహనీయుని గురించి తలుచుకుంటూ ఆయన రచించిన రాజ్యాంగం వలన ఈరోజు మనమంతా జీవిస్తున్నామన్నారు. భారతదేశంలోని ప్రజలందరూ ఆత్మగౌరవంతో బ్రతుకుతున్నారంటే అది అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలన అని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన కృషి ఎంతో గొప్పదని మంత్రి ఫరూక్ కొనియాడారు.
ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీదేవి , నాగార్జున, నంద్యాల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సుమలత, జెపి, బ్యాంకు తిమ్మయ్య , మాజీ కౌన్సిలర్ దేవరపాటి రవికుమార్ , కొండారెడ్డి, నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, కామణి మల్లికార్జున, బింగుమల్ల శ్యామ్ సుందర్ గుప్తా, మిద్దె ఉసేని , త్రిలింగేశ్వర్ రెడ్డి, రంగ ప్రసాద్ , ఓబుల్ రెడ్డి, అలీమ్ తదితరులు పాల్గొన్నారు

# దేశ స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో విద్యార్ధులు.

**...ఆకట్టుకున్న సాంప్రదాయ వేషధారణలు**







## యూజర్ల ప్రైవసీకి ప్రమాదం.. ఫోన్ లొకేషన్పై కేంద్రం కొత్త రూల్!

అమరావతి,**డిసెంబరు6 ఆంధ్ర ప్రగతి**
దేశంలో నిఘా వ్యవస్థను పటిష్టం చేసేందుకు, నేర దర్యాప్తును సులభతరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక కీలక ప్రతిపాదనను పరిశీలిస్తోంది. దీని ప్రకారం, ఇకపై స్మార్ట్ఫోన్లలో లొకేషన్ సర్వీసులను వినియోగదారులు ఆఫ్ చేయడానికి వీలుండదు. ఈ ఫీచర్ను శాశ్వతంగా ఆన్లోనే ఉంచేలా మొబైల్ తయారీ సంస్థలు మార్పులు చేయాలన్నది ఈ ప్రతిపాదన సారాంశం.
ప్రస్తుతం నేరాల దర్యాప్తులో భాగంగా టెలికం సంస్థలు నిందితుల ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా వారున్న ప్రాంతాన్ని మాత్రమే గుర్తించగలుగుతున్నాయి. కచ్చితమైన లొకేషన్ను తెలుసుకోవడం సాధ్యం కావడం లేదు. ఈ సమస్యను అధిగమించేందుకు, సెల్యులర్ డేటా, ఉపగ్రహ సిగ్నల్స్ను ఉపయోగించే ఏ–జీపీఎస్ (అసిస్టెడ్–గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్) టెక్నాలజీని ఫోన్లలో తప్పనిసరిగా యాక్టివేట్ చేయాలని సెల్యులర్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రభుత్వానికి సూచించింది.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 06:**
విద్యార్థులు దేశ స్వాతంత్ర సమరయోధుల వేషధారణలు,సాంప్రదాయ వేషధారణలు ఆకట్టుకున్నాయి అని శ్రీ సంకల్ప్ విద్యా సంస్థల అధినేత సుధాకర్ పేర్కొన్నారు.నంద్యాల పట్టణం సంజీవనగర్ శ్రీ సంకల్ప్ పాఠశాలలో కల్చరల్ ఎక్స్ట్రా వాగాంజ అను వినూత్న కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ వేషధారణలతో తమ దైన శైలిలో అద్భుత ప్రదర్శనలు ఇచ్చి ఆకట్టుకున్నారు.శ్రీ సంకల్ప్ విద్యాసంస్తల అధినేత సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ గైనకాలజిస్ట్ కల్పనా రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ రాష్ట్రాలకు



సంబంధించిన సంస్కృతులు,సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా వేషధారణ,భాషలతో అలరించారు.ఆయా రాష్ట్రాలకు చెందిన శ్రీయ నృత్య ప్రదర్శన చేశారు.మన స్వాతంత్ర సమరయోధుల ను గుర్తు చేసుకుంటూ వారి వేష దారిన అందరిని ఆకట్టుకుంది.ప్రాంతాలు,రాష్ట్రాలు,భాషలు వేరైనా మేమంతా ఒకటే అనే సందేశం భారతీయులం మేమంతా ఒకటే అనే భావన ప్రదర్శించడం హర్షించదగ్గ విషయం అన్నారు.విద్యార్థులకు చదువుతో పాటు స్వాతంత్ర సమరయోధుల సాహస గాథలు,కలలు,సాంప్రదాయాలు విద్యార్థుల కు తెలియజేస్తే వారిలో మరింత మేధస్సు పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గోల్డ్ మెడల్ సాధించిన శాంతిరామ్ మెడికల్ కళాశాల విద్యార్థి..!

## పిజి విద్యార్థిని కవిత కు గోల్డ్ మెడల్ బహుకరించిన శాంతిరామ్ యాజమాన్యం.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా డిసెంబర్ 06:** శాంతి రామ్ మెడికల్ కాలేజ్ అండ్ జనరల్ హాస్పిటల్ వారు నంద్యాల లో సైకియాట్రీ విభాగానికి చెందిన ఉత్తమ అవుట్ గోయింగ్ పీజీ విద్యార్థులకు 2024 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం బంగారు పతకం అందించే కార్యక్రమాన్ని సైకియాట్రీ విభాగాధిపతి డా. పి. ఎస్. మూర్తి స్పాన్సర్‌గా ప్రారంభించారు.

ఈ 2025 సంవత్సరానికి గాను డా. పి. ఎస్. మూర్తి బెస్ట్ అవుట్ గోయింగ్ పీజీ గోల్డ్ మెడల్ ను సైకియాట్రీ విభాగానికి చెందిన డా. యం.కవితకు ప్రదానం చేశారు. ఈ అవార్డు ప్రదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్.జీ.యం అండ్ శాంతిరామ్ గ్రూప్ చైర్మన్ డా. ఎం. శాంతిరాముడు డా. యం.కవితకు బంగారు పతకాన్ని అందించి ఆమెను అభినందించారు,

ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ డా. ఎం. మాధవి లత, ప్రిన్సిపల్ డా. వసంత్ ఆర్. చవాన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. యం.రాఘురాం, మేనేజింగ్ డైరెక్టర్ డా. పి. రవిబాబు, మెడికల్ సూపరింటెండెంట్ డా. ఎం. మధుసూధన్ రెడ్డి, ఆర్.ఎం.ఓ డా. కె. నరేంద్రుడు పాల్గొని డా. యం.కవితను అభినందించి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.




# వెనిజులా లక్ష్యంగా అమెరికా దాడులు

## మళ్లీ ఉద్రిక్తతలు పెరిగే అవకాశాలు

వాషింగ్టన్,**డిసెంబరు6 ఆంధ్ర ప్రగతి** వెనిజులా లక్ష్యంగా అమెరికా కరేబియన్ సముద్రతీర ప్రాంతంలో దాడులను కొనసాగిస్తుంది.. మాదకద్రవ్యాలు అక్రమ రవాణా చేస్తున్నదన్న నెపంతో ఒక పడవపై అమెరికా వైమానికి దాడి చేసింది. ఈ దాడిలో నలుగురు మృతి చెందారని పెంటగాన్ వెల్లడించింది.. ఉగ్రవాదసంస్థ అంతర్జాతీయ జలాల్లో డ్రగ్స్ అక్రమ రవాణా చేస్తున్న పడవపై దాడి చేశామని యూఎస్ రక్షణ శాఖ కార్యదర్శి పీట్ హెగ్సేట్ ఎక్స్‌లో తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వెనిజులా గగనతలాన్ని మూసేసిన అనంతరం ఈ దాడి జరగటం గమనార్హం. ట్రంప్ ప్రభుత్వంపై వెనిజులాపై దాడుల నేపథ్యంలో అమెరికన్లు తీవ్రంగా విమర్శిస్తున్నారు. రక్షణశాఖ ఆదేశాల మేరకే ఈ దాడులు జరిగాయని యూఎస్ సదరన్ కమాండ్ ధృవీకరించింది. కాగా యూఎస్ జరుపుతున్న వరుస దాడులపై అంతర్జాతీయ సమాజం నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నా అమెరికా ఖాతరు చేయడంలేదు. ఇటీవల మదురోతో ఫోన్‌లో మాట్లాడానని స్వయంగా ట్రంప్ వెల్లడించారు. అయితే ఏం మాట్లాడానో చెప్పనని మీడియా ఎదుట వాపోయారు. అనంతరం వెనిజులా తీరాలకు సమీపంలో అమెరికా భారీ సైనిక వనరులను మోహరించటం వేగవంతం చేసింది. త్వరలో మిలిటరీ దాడులు జరిగే అవకాశం ఉన్నదని పలువురు హెచ్చరిస్తున్నారు. అయితే వెనిజులా మాత్రం అమెరికా చర్యలను ఖండించింది. ధీటుగా సమాధానమిస్తున్నది. అమెరికా చర్యలు తమ పభుత్వాన్ని కూల్చివేయడానికి చేస్తున్న ప్రయత్నాలను సాగనీయమని వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో ప్రకటించారు.

--------------------

# పెరుగుతున్న చలి తీవ్రత

## పడిపోతున్న ఉష్ణోగ్రతలు

హైదరాబాద్బాద్,
**,డిసెంబరు6 ఆంధ్ర ప్రగతి**



ఉభయ తెలుగు రాష్ట్రాల్లో క్రమంగా ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి చేరుకుంటున్నాయి. హైదరాబాద్‌లో రాత్రి చలి పెరుగుతోంది. ఉత్తర తెలంగాణ చలిగుప్పిట్లోకి వెళుతున్నది. అటు విశాఖ మన్యంలో కూడా చలి పెరిగింది. వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులతో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోయి చలి తీవ్రత ప్రజలకు వణుకు పుట్టిస్తుంది. ఇప్పుడే చలి తీవ్రత ఇలా ఉంటే.. రాబోయే జనవరి మాసంలో ఎలా ఉండబోతుందోనని జనం బెంబేలెత్తిపోతున్నారు. గత పక్షం రోజులుగా వాతావరణంలో భారీ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మధ్యాహ్నం ఉష్ణోగత్రలు పెరిగిపోయి రాత్రి వేళల్లో చలి తీవ్రత కనిపిస్తుంది. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా గరిష్ఠ ఉష్ణోగ్రత 28.0 డిగ్రీల సెల్సియస్ కాగా కనిష్ఠ ఉష్ణోగ్రత 11.5గా నమోదైంది. ఆదిలాబాద్ రూరల్ పిప్పల్‌ధరిలో 11.1, తలమడుగులో 11.2, బేల మండలం చప్రాలలో 11.7, మావల మండలంలో 11.8, గాదిగూడలో కారికెలో 12.0, తాంసిలో 12.3, ఇంద్రవెల్లిలో 12.8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మారుమూల గిరిజన గ్రామాలను దట్టమైన పొగమంచు కప్పేస్తుంది. ఉదయం 9గంటల వరకు బయటకు వెళ్లేందుకే ప్రజలు భయపడుతున్నారు. సాయంత్రం 5వరకే పనులను ముగించుకుని ఇళ్లలోకి వెళ్లి పోతున్నారు. రాత్రీపగలు అనే తేడా లేకుండా వెచ్చని దుస్తులను ధరిస్తున్నారు. చలి తీవ్రతకు చలి మంటలు వేసుకుంటు వెచ్చదనం పొందుతున్నారు. ఏపీలోని అల్లూరి జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. అల్లూరి జిల్లాలోని జి.మాడుగులలో 10 డిగ్రీలు, అరకులో 11 డిగ్రీలు, పాడేరులో 12 డిగ్రీలు, చింతపల్లిలో 12.5 , గూడెంకొత్తవీధి: 5.5, జి.మాడుగుల: 10డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ చెబుతోంది. ఉష్ణోగ్రతలు పడిపోతున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగం కోరుతోంది.

-------------

# జోగి రమేష్ అండతోనే మద్యం దందా

## నకిలీ మద్యంపై సిట్ ఛార్జ్‌షీట్

విజయవాడ,అమరావతి,**డిసెంబరు6 ఆంధ్ర ప్రగతి**

వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి జోగి రమేష్ అండతోనే ఇబ్రహీంపట్నంలో అద్దేపల్లి జనార్ధన్రావు నకిలీ మద్యం దందా మొదలుపెట్టారని ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ ఛార్జిషీట్ దాఖలు చేసింది. కూటమి ప్రభుత్వంలో ఊరూరా నకిలీ మద్యం తయారవుతోందని దుష్ప్రచారం చేయడమే లక్ష్యంగా ఆయనతో ములకలచెరువులో జోగి రమేష్ నకిలీ మద్యం తయారీ కేంద్రం ఏర్పాటు చేయించారని అధికారులు గుర్తించారు. విజయవాడ నకిలీ మద్యం కేసులో సిట్ ఎనిమిది మంది నిందితులపై ఎక్సైజ్ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈ కేసులో పలువురు వ్యక్తుల పాత్రను అధికారులు వివరించారు. నకిలీ మద్యం తయారీకి సంబంధించి ప్రధాన నిందితుడు అద్దేపల్లి జనార్ధనరావు (ఎ1), ఆయన సోదరుడు జగన్మోహన్‌రావు (ఎ2) కీలక పాత్ర పోషించినట్లు సిట్ అధికారులు ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం తయారీ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించింది. చార్జిషీట్ ప్రకారం.. జనార్ధనరావు, జగన్మోహన్‌రావులు జోగి రమేష్, జోగి రాములకు రెండు మూడు నెలలకొకసారి రూ. 3-5 లక్షలు అందించేవారని, కొన్నిసార్లు జనార్ధనరావు నేరుగా నగదు అందించారని దర్యాప్తులో అధికారులు గుర్తించారు. 2006?2019 మధ్య జోగి రమేష్, జనార్ధనరావులకు వ్యక్తిగత పరిచయాలు ఉండేవని ÷ూఎ÷ు పేర్కొంది. రమేష్, రాము స్వర్ణ బార్‌లో భాగస్వాములుగా ఉన్నారని, 2019లో దాని పేరు చెర్రీస్ బార్‌గా మార్చారని, 2017లో ఇబ్రహీంపట్నం బార్‌ల సిండికేట్‌లో రమేష్, రాములు కీలక పాత్రలో ఉన్నారని అధికారులు ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు.



# విద్యావ్యవస్థలో సమూల మార్పులకు కృషి

## ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ట్వీట్





అమరావతి,**డిసెంబరు6 ఆంధ్ర ప్రగతి :** విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలనే ధృడ సంకల్పంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ట్వీట్ పెట్టారు. విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో, అధునాతన సదుపాయాలు కల్పించి, పోషక ఆహారాన్ని, నాణ్యమైన విద్యను అందించాలని ప్రభుత్వం భావిస్తోందని పేర్కొన్నారు. ఇదే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో మంత్రి నారాలోకేష్ చేస్తున్న కృషికి అభినందనీయమని ప్రశంసించారు. తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను భాగస్వామ్యం చేసేలా నిర్వహిస్తున్న మెగా పేరెంట్, టీచర్స్ మీటింగ్స్‌లో పాల్గొనడం ఆనందంగా ఉందని వ్యాఖ్యానించారు.

## ఏపీ అధికార భాషా సంఘం అధ్యక్షుడుగా విక్రమ్ పూల




అమరావతి,**డిసెంబరు6 ఆంధ్ర ప్రగతి** మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం నూతన అధ్యక్షుడిగా పి. త్రివిక్రమరావు (విక్రమ్ పూల) నియమితులయ్యారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన ఈ పదవిలో రెండేళ్ల పాటు కొనసాగుతారని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఈ నియామకంతో పాటు అధికార భాషా సంఘం నిర్వర్తించాల్సిన కీలక బాధ్యతలను, కార్యాచరణను కూడా ప్రభుత్వం స్పష్టంగా నిర్దేశించింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అధికారిక కార్యక్రమాల్లో ఆంగ్ల భాష వాడకాన్ని నియంత్రించి, తెలుగు వినియోగాన్ని ప్రోత్సహించడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించింది. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో తెలుగు వాడకం ఏ స్థాయిలో ఉందో తనిఖీలు చేసే అధికారాన్ని సంఘానికి కల్పించింది. తనిఖీల అనంతరం సంబంధిత అధికారులకు తగిన సూచనలు ఇవ్వాలని పేర్కొంది. తెలుగు భాష వినియోగంలో సాధించిన ప్రగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని, అధికార భాషాభివృద్ధికి అవసరమైన సిఫార్సులతో ప్రభుత్వానికి నివేదికలు సమర్పించాలని కూడా ప్రభుత్వ ఉత్తర్వుల్లో వివరించింది.

.........

# విపరీతంగా పెరిగిన విమాన టికెట్ల ధరలు

## సొమ్ము చేసుకుంటున్న విమానయాన సంస్థలు -ధరలపై గగ్గోలు పెడుతున్న ప్రయాణికులు

న్యూఢిల్లీ,,**డిసెంబరు6 ఆంధ్ర ప్రగతి** దేశీయ విమానయాన రంగంలో గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న గందరగోళం శుక్రవారం మరింత తీవ్రరూపం దాల్చింది. ఇండిగోకు చెందిన వందలాది విమాన సర్వీసుల రద్దు కావడంతో ఎదురైన పరిస్థితిని ఇతర విమానయాన సంస్థలు సొమ్ము చేసుకుంటున్నాయి. ప్రయాణికులను తీవ్రంగా దోచుకుంటున్నాయి. టికెట్ ధరలను భారీగా పెంచేశాయి. సాధారణ ధరల కంటే ఏకంగా 3 నుంచి 10 రెట్లు అధిక ధరలకు టికెట్లు విక్రయిస్తున్నాయి. దీంతో ప్రయాణికులు గగ్గోలు పెడుతున్నారు. అత్యవసర ప్రయాణాలు చేయాల్సిన వారికి ఇది పెనుభారంగా మారింది. ప్రధాన నగరాల మధ్య ఒక్కరోజు ప్రయాణానికి సంబంధించిన టికెట్ ధరలు ఆకాశాన్ని తాకాయి. శుక్రవారం నాటి ధరలను పరిశీలిస్తే ఢిల్లీ - బెంగళూరు విమాన టికెట్ ధర రూ. 1,02,000గా నమోదు కాగా.. చెన్నై - ఢిల్లీ మార్గంలో టికెట్ ధర రూ. 90,000కు చేరింది. అదేవిధంగా ఢిల్లీ - ముంబైకి ఒక టికెట్ ధర ఏకంగా రూ. 54,222 పలికింది. ఇతర విమానయాన సంస్థల టికెట్ల ధరలు కూడా రూ. 20 వేల నుంచి రూ. 40 వేల మధ్యలో కొనసాగుతున్నాయి. ముంబై - శ్రీనగర్ మార్గంలో సాధారణంగా రూ. 10 వేల లోపు ఉండే టికెట్ ధర, ఇప్పుడు రూ. 62,000కు పెరిగింది. రౌండ్ ట్రిప్ తీసుకుంటే దాదాపు రూ. 92 వేల వరకు ఉంటోంది.ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు ప్రయాణించాలనుకునే వారికి కూడా అధిక ధరల సెగ తగిలింది. శనివారం నాటి ప్రయాణానికి ఢిల్లీ-హైదరాబాద్ ఎయిరిండియా విమాన టికెట్ ధర రూ. 33,000కు చేరుకుంది. సాధారణ రోజుల్లో ఈ మార్గంలో టికెట్ ధర కేవలం రూ. 5,000 నుంచి రూ. 7,000 మధ్య మాత్రమే ఉంటుంది. రాబోయే రోజుల్లో కూడా పరిస్థితి మెరుగుపడే సూచనలు కనిపించడం లేదు. డిసెంబర్ 7వ తేదీన ఢిల్లీ-చెన్నై ఎకానమీ క్లాస్‌లో కనీస టికెట్ ధర రూ. 53,000గా, ఢిల్లీ-హైదరాబాద్ కనీస ధర రూ. 25,000గా నమోదైంది. ఈ భారీ పెరుగుదల కారణంగా ప్రయాణాలు అత్యవసరం కానివారు తమ ప్రణాళికలను వాయిదా వేసుకుంటున్నారు. విమాన సర్వీసుల రద్దుపై ఇండిగో సంస్థ ప్రయాణికులకు క్షమాపణలు చెప్పింది. ఈ సంక్షోభంపై సోషల్ మీడియా వేదికగా వివరణ ఇస్తూ, "క్షమించండి... మిమ్మల్ని జాగ్రత్తగా చూసుకుంటాం" అని ప్రయాణికులకు సందేశం పంపింది. ఈ నేపథ్యంలో బాలీవుడ్ నటుడు సోనూ సూద్ స్పందిస్తూ, విమానాశ్రయాల్లోని ఇండిగో సిబ్బంది పట్ల దయతో మెలగాలని ప్రయాణికులను కోరారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'ఖాతాలో ఒక వీడియో సందేశాన్ని పోస్ట్ చేశారు. విమానం ఆలస్యమైతే కలిగే అసహనాన్ని తాను అర్థం చేసుకోగలనని, అయితే ఆ కోపాన్ని సిబ్బందిపై చూపించడం సరికాదని సోనూ సూద్ హితవు పలికారు. "దయచేసి ఇండిగో సిబ్బంది పట్ల దయగా, వినయంగా ఉండండి. విమానాల రద్దు భారాన్ని వారు కూడా మోస్తున్నారు. వారికి మనం మద్దతుగా నిలుద్దాం" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. ఇండిగో సమస్యల వల్ల తన కుటుంబ సభ్యులు కూడా ఎయిర్‌పోర్టులో దాదాపు 8 గంటల పాటు చిక్కుకుపోయారని సోనూ సూద్ వెల్లడించారు. "అక్కడ ప్రయాణికులు సిబ్బందిపై ప్రదర్శిస్తున్న కోపం, ఆగ్రహం చూసి చాలా బాధేసింది. వారిని తిడుతున్నారు, దుర్భాషలాడుతున్నారు. ఇది చాలా తప్పు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కౌంటర్ వద్ద నిల్చున్న ఉద్యోగి విమానం రద్దుకు లేదా ఆలస్యానికి కారణం కాదని గుర్తుచేశారు. "ఆ సిబ్బంది కూడా మనలాంటి ఉద్యోగులే. వారు కూడా గంటల తరబడి తిండి, నీళ్లు లేకుండా అందరి కోపాన్ని భరిస్తున్నారు. దయచేసి ప్రశాంతంగా, చిరునవ్వుతో మాట్లాడండి. సహకరిస్తే సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయి" అని సూద్ విజ్ఞప్తి చేశారు. అదే సమయంలో, "ఇండిగో, దయచేసి ఈ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించండి. చాలా మంది ఇబ్బంది పడుతున్నారు" అంటూ సంస్థ యాజమాన్యాన్ని ఆయన కోరారు.




# పురుషుడిపై మహిళ అత్యాచారం

## మహారాష్ట్రలో విచిత్ర ఘటన

పూణె, **డిసెంబరు6 ఆంధ్ర ప్రగతి** మహారాష్ట్రలో ఓ విచిత్ర ఘటన వెలుగులోకి వచ్చింది. ఓ పురుషుడికి మత్తుమందు ఇచ్చి అత్యాచారానికి పాల్పడటమే కాకుండా, తనను పెళ్లి చేసుకోకుంటే రేప్ కేసు పెడతానంటూ ఓ మహిళ బెదిరించిన ఘటన పూణెలోని కోత్రుడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితురాలిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, ముంధ్వా ప్రాంతానికి చెందిన 37 ఏళ్ల వ్యక్తికి, కోత్రుడ్‌కు చెందిన 38 ఏళ్ల మహిళతో పరిచయం ఏర్పడింది. తాను హైకోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్నానని ఆమె నమ్మబలికింది. బాధితుడిపై అతని భార్య పెట్టిన కేసులో న్యాయసహాయం చేస్తానని చెప్పి అతనికి దగ్గరైంది. ఈ క్రమంలో, అతనికి మత్తుమందు ఇచ్చి వేర్వేరు ప్రదేశాలకు తీసుకెళ్లి మూడుసార్లు అత్యాచారం చేసినట్లు బాధితుడు తన ఫిర్యాదులో ఆరోపించాడు. ఆ తర్వాత, నిందితురాలు తనను వివాహం చేసుకోవాలని బాధితుడిపై ఒత్తిడి తెచ్చింది. అతను అందుకు నిరాకరించడంతో, "నన్ను పెళ్లి చేసుకో, లేదా రూ. 2 లక్షలు ఇవ్వు. లేకపోతే నీపై అత్యాచారం కేసు పెట్టి జైలుకు పంపిస్తాను" అని బెదిరించినట్లు బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.


# సనత్ జయసూర్య వరల్డ్ రికార్డును బద్దలు కొట్టిన డి కాక్



సౌతాఫ్రికా స్టార్ బ్యాట్స్‌మెన్ క్వింటన్ డి కాక్ భారత జట్టుపై తన అద్భుతమైన రికార్డును మరోసారి నిరూపించుకున్నాడు. విశాఖపట్నంలో భారత్‌తో జరుగుతున్న మూడో వన్డే మ్యాచ్‌లో డి కాక్ కేవలం 80 బంతుల్లోనే మెరుపు సెంచరీ సాధించి తన జట్టుకు బలమైన పునాది వేశాడు. ఈ సిరీస్‌లోని తొలి రెండు మ్యాచ్‌లలో డి కాక్ పెద్దగా రాణించలేకపోయినప్పటికీ, నిర్ణయాత్మకమైన మూడో మ్యాచ్‌లో మాత్రం తనదైన శైలిలో బ్యాటింగ్ చేసి భారత బౌలర్లకు చుక్కలు చూపించాడు. భారత్‌పై వన్డేల్లో డి కాక్‌కు ఇది ఏడో సెంచరీ కావడం విశేషం. భారతదేశంపై వన్డేల్లో అత్యధిక సెంచరీలు సాధించిన రికార్డును డి కాక్ ఈ సెంచరీతో బద్దలు కొట్టాడు. గతంలో శ్రీలంక దిగ్గజ క్రికెటర్ సనత్ జయసూర్య భారత్‌పై 85 ఇన్నింగ్స్‌లలో 7 సెంచరీలు సాధించి ఈ ప్రపంచ రికార్డును కలిగి ఉన్నాడు. అయితే క్వింటన్ డి కాక్ కేవలం 24 ఇన్నింగ్స్‌లలోనే ఏకంగా ఏడు సెంచరీలు సాధించి జయసూర్య రికార్డును తుడిచిపెట్టాడు. భారత్‌తో ఆడిన తొమ్మిది సార్లు 50 లేదా అంతకంటే ఎక్కువ స్కోరు చేయగా, అందులో ఏడుసార్లు దానిని సెంచరీగా మలచడం డి కాక్ అత్యద్భుతమైన కన్వర్షన్ రేట్‌కు నిదర్శనం. ఈ మ్యాచ్‌లో భారత జట్టు కెప్టెన్ కేఎల్ రాహుల్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. ఈ టాస్ విజయంతో, వన్డేల్లో భారత జట్టు వరుసగా 20 మ్యాచ్‌లలో టాస్ కోల్పోయిన పరంపరకు తెరపడింది.

# సునాయాస విజయం..

## సిరీస్ టీమిండియాదే!





%ఇంటర్నెట్ డెస్క్: సౌతాఫ్రికాతో వైజాగ్ వేదికగా జరిగిన మూడో వన్డేలో టీమిండియా సునాయాసంగా గెలుపొందింది. 271 పరుగుల విజయ లక్ష్యంతో ఛేదనకు దిగిన భారత్.. కేవలం ఒక వికెట్ కోల్పోయి 39.5 ఓవర్లలోనే ఆటను ముగించింది. యశస్వి జైస్వాల్(116) అజేయ సెంచరీతో చెలరేగాడు. వన్డేల్లో యశస్వికి ఇది తొలి శతకం కావడం విశేషం. 75 బంతుల్లో అర్ధ శతకం చేసిన జైస్వాల్.. మరో 36 బంతుల్లోనే మూడంకెల స్కోరును అందుకున్నాడు. కేశవ్ మహరాజ్ బౌలింగ్‌లో రోహిత్ శర్మ(75) తొలి వికెట్‌గా వెనుదిరిగిన తర్వాత క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ(65) ఆది నుంచి దూకుడుగా ఆడుతూ నాటౌట్‌గా నిలిచాడు. ఈ మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియా 2-1 తేడాతో సిరీస్‌ను సొంతం చేసుకుంది.

తొలుత టాస్‌లో గెలుపొందినప్పుడే జట్టుకి విజయం ఖాయం అన్నట్టుగా అభిమానులు భావించారు. బ్యాటింగ్‌కి దిగిన సౌతాఫ్రికా.. ఆరంభంలో వికెట్ కోల్పోయింది. డికాక్(106), టెంబా బవుమా(48) మినహా మిగతా బ్యాటర్లంతా టీమిండియా బౌలర్ల ధాటికి కుప్పకూలారు. 47.5 ఓవర్లకే 270 పరుగులు చేసి సౌతాఫ్రికా ఆలౌటైంది. తొలి ఇన్నింగ్స్‌లో కుల్‌దీప్ యాదవ్, ప్రసిద్ధ కృష్ణ చెరో నాలుగు వికెట్లు తీశారు.

# పవర్ హిట్టింగ్..

## రోహిత్ శర్మ ప్రపంచ రికార్డు




టీమిండియా-సౌతాఫ్రికా జట్లు వైజాగ్ వేదికగా మూడో వన్డేలో తలపడుతున్నాయి. తొలి ఇన్నింగ్స్‌లో 270 పరుగులు చేసిన సౌతాఫ్రికా.. టీమిండియాకు 271 లక్ష్యాన్ని నిర్దేశించింది. ఛేదనకి దిగిన భారత్ ఆది నుంచి నిలకడగా ఆడుతుంది. ఈ క్రమంలో స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ(%=శీష్ట్రఊ రాష్ట్రుతీఝ%) ఓ కీలక మైలురాయిని అందుకున్నాడు. హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 20,000 పరుగుల మార్కును అధిగమించాడు. ఈ ఘనత సాధించిన ప్రపంచంలోనే 14వ ఆటగాడిగా.. భారత నాలుగో క్రికెటర్‌గా రోహిత్ శర్మ రికార్డు సృష్టించాడు. ఈ జాబితాలో క్రికెట్ దిగ్గజాలు సచిన్ టెండూల్కర్(34,357 పరుగులు), విరాట్ కోహ్లీ(27,910 పరుగులు), రాహుల్ ద్రవిడ్(24,064 పరుగులు) తొలి మూడు స్థానాల్లో ఉన్నారు. మరోవైపు హిట్‌మ్యాన్‌కు విశాఖలో ఇది మూడో హాఫ్ సెంచరీ కావడం విశేషం. రోహిత్ తన కెరీర్‌లో ఇప్పటివరకు 50 సెంచరీలు, 110 హాఫ్ సెంచరీలు పూర్తి చేశాడు. భారత్ తరఫున 50 అంతర్జాతీయ సెంచరీలు చేసిన మూడో ఆటగాడిగా రోహిత్ నిలిచాడు. అతడికి ముందు సచిన్(100), విరాట్(83) ఉన్నారు. వన్డేల్లో ఇండియాలో రోహిత్.. 5వేల పరుగులు పూర్తి చేసుకున్నాడు.

# ఆర్సీబీ కొనుగోలు రేసులో అమెరికన్ బిలియనీర్!



పీఎల్‌లో అత్యంత ఆదరణ కలిగిన ఫ్రాంచైజీల్లో ఒకటైన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వేలానికి సిద్ధమైంది. ప్రస్తుత యజమాని డయాజియో సంస్థ ఈ ఫ్రాంచైజీని విక్రయించాలని నిర్ణయించింది. ఇక ఈ ఫ్రాంచైజీని సొంతం చేసుకోడానికి పలువురు ఆసక్తి చూపుతున్నారు. ఈ రేసులో అమెరికాకు చెందిన టెక్ బిలియనీర్ సంజయ్ గోవిల్ ముందున్నారు. ఈ విక్రయ పక్రియను 2026 మార్చి 31 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రముఖ మద్యం తయారీ సంస్థ డయాజియో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు తెలియజేసింది. సంజయ్ గోవిల్ ఇప్పటికే క్రీడా రంగంలో, ముఖ్యంగా క్రికెట్‌లో అనుభవం ఉన్న వ్యక్తి. ఇంగ్లండ్‌లో జరిగే 'ది హండ్రెడ్' లీగ్‌లోని వెల్ష్ ÷ర్ ఫ్రాంచైజీకి, అమెరికా మేజర్ లీగ్ క్రికెట్ లోని వాషింగ్టన్ ఫ్రీడమ్ జట్టుకు ఆయన సహ యజమానిగా ఉన్నారు. క్రికెట్ ఫ్రాంచైజీలలో పెట్టుబడులు పెట్టి, వాటిని విజయవంతంగా నడపడంలో ఆయనకు మంచి పేరుంది. ఇప్పుడు ఆయన బృందం ఆర్‌సీబీని సొంతం చేసుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది. తాజా నివేదికల ప్రకారం, ఆర్‌సీబీ ఫ్రాంచైజీ విలువ దాదాపు 2 బిలియన్ డాలర్లు అంటే..సుమారు రూ.16,800 కోట్లు ఉంటుందని అంచనా. విరాట్ కోహ్లీ, ÷-లగెన్ మ్యాక్స్‌వెల్ వంటి స్టార్ ఆటగాళ్ల కారణంగా ఆర్‌సీబీకి విపరీతమైన అభిమానులు, బ్రాండ్ విలువ ఉన్నాయి. ఈ ఏడాదే తొలిసారిగా ఐపీఎల్ టైటిల్ గెలిచిన ఆర్‌సీబీ ఫ్యాన్ ఫాలోయింగ్ ను మరింత పెంచుకుంది. ఈ విక్రయ పక్రియలో భారతీయ సంస్థలతో పాటు విదేశీయులు కూడా పాల్గొనడం ఐపీఎల్ అంతర్జాతీయ ఆదరణకు నిదర్శనంగా నిలుస్తోంది.

# కేఎల్ రాహుల్ నిస్వార్థపరుడు

## సౌతాఫ్రికా మాజీ పేసర్ డేల్ స్టెయిన్



వన్డే కెప్టెన్ కేఎల్ రాహుల్‌పై సౌతాఫ్రికా మాజీ పేసర్ డేల్ స్టెయిన్ ప్రశంసల జల్లు కురిపించాడు. భారత జట్టులోనే అతను నిస్వార్థపరు డని, జట్టు అవసరాల కోసం ఆడుతాడని తెలిపాడు. వ్యక్తిగత కెరీర్ కోసం కాకుండా జట్టు కోసం ఆడుతా డని కొనియాడాడు. వన్డేల్లో రాహుల్ టాప్-3లో ఆడితే కచ్చితంగా సెంచరీ చేస్తాడని, కానీ అతను జట్టు అవసరాల కోసం మిడిలార్డర్‌లో ఆడుతున్నాడని చెప్పాడు. సౌతాఫ్రికాతో తొలి రెండు వన్డేల్లో కేఎల్ రాహుల్ 60(56 బంతుల్లో), రెండో మ్యాచ్2లో 66 నాటౌట్(43 బంతుల్లో) హాఫ్ సెంచరీలతో రాణించాడు. కేఎల్ రాహుల్ గురించి స్టార్ స్పోర్ట్స్ షోలో మాట్లాడిన డేల్ స్టెయిన్.. జట్టుకు తగ్గట్లు ఆడే మెచ్యూరిటీ అతనికి ఉందని చెప్పాడు. 'కేఎల్ రాహుల్‌కు ఎలా ఆడాలో బాగా తెలుసు. ఒకవేళ అతను టాప్-3లో బ్యాటింగ్ దిగితే.. కచ్చితంగా సెంచరీలు సాధించగలడు. కానీ ప్రస్తుతం అతను జట్టు కోసం ఆడుతున్నాడు. మిడిలార్డర్‌లో ఎలాంటి పాత్ర పోషించాలో అతనికి తెలుసు. తొలి వన్డేతో పాటు రెండో వన్డేలోనూ అతను హాఫ్ సెంచరీలు చేశాడు. ఎప్పుడూ తగ్గాలో.. ఎప్పుడు వేగంగా ఆడాలనే విషయంపై అతనికి అవగాహన ఉంది. కెప్టెన్‌గా కూడా రాహుల్ మెరుగైన ప్రదర్శన చేస్తున్నాడు. తొలి వన్డేలో అతను జట్టును విజయపథంలో నడిపించాడు. రెండో మ్యాచ్‌లో జడేజాతో కలిసి దూకుడుగా ఆడాడు. ఫినిషింగ్ పాత్రలో అతను పరిణతితో వ్యవహరిస్తున్నాడు.'అని డేల్ స్టెయిన్ చెప్పుకొచ్చాడు.కేఎల్ రాహుల్ ఇప్పటి వరకు వన్డేల్లో 83 ఇన్నింగ్స్‌ల్లో 49.50 సగటుతో 3128 పరుగులు చేశాడు. ఇందులో మూడు సెంచరీలు, 20 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అతను చివరిసారిగా వన్డే ప్రపంచకప్ 2023లో నెదర్లాండ్స్‌పై సెంచరీ చేశాడు. ఆ మ్యాచ్‌లో రాహుల్ కేవలం 64 బంతుల్లోనే 102 పరుగులు సాధించాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్, వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ గాయాలతో జట్టుకు దూరం కావడంతో కేఎల్ రాహుల్ తాత్కలిక సారథిగా జట్టును నడిపిస్తున్నాడు. రాంచీ వేదికగా తొలి మ్యాచ్ గెలిచిన భారత్.. రెండో వన్డేలో 4 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. వైజాగ్ వేదికగా మూడో వన్డే జరగనుంది.

# పీఎస్‌కే, ఆర్‌సీబీ, ముంబైని వెనక్కి నెట్టిన పంజాబ్ కింగ్స్!



ఏడాది(2025) నెటిజన్లు అత్యధికంగా సెర్చ్ చేసిన అంశాల జాబితాను గూగుల్ ప్రకటించింది. క్రీడా జట్ల విభాగంలో ఐపీఎల్ నుంచి పంజాబ్ కింగ్స్ అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో విజేతగా నిలిచిన ఆర్‌సీబీ కంటే.. పంజాబ్ కింగ్స్ గురించే నెటిజన్లు అత్యధికంగా సెర్చ్ చేశారు. అత్యధిక టైటిళ్లు గెలిచిన ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ కూడా ఈ లిస్ట్‌లో వెనకబడ్డాయి. మొత్తం నాలుగు ఐపీఎల్ జట్లు టాప్ 10లో చోటు దక్కించుకున్నాయి. ఐపీఎల్ 2025 సీజన్ ఆర్‌సీబీకి బాగా కలిసొచ్చింది. 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత ఆర్‌సీబీ విజేతగా నిలిచింది. ÷నైల్లో పంజాబ్ కింగ్స్‌ను ఓడించి ఆర్‌సీబీ తొలిసారి ఐపీఎల్ టైటిల్‌ను ముద్దాడింది. అయినా ఆ జట్టు టాప్ సెర్చ్‌లో లేదు. విరాట్ కోహ్లీ, ధోనీ, రోహిత్ శర్మ వంటి బిగ్ స్టార్స్ ఉన్నప్పటికీ.. ఆర్‌సీబీ, సీఎస్‌కే, ముంబై ఇండియన్స్ అత్యధికంగా సెర్చ్ చేసిన జట్లలో టాప్-3లో లేకపోవడం అభిమానులు ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ మూడు స్టార్ టీమ్స్‌ను వెనక్కునెట్టి పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ అగ్రస్థానంలో నిలిచాయి. అత్యధికంగా సెర్చ్ చేసిన ఐపీఎల్ టీమ్స్‌లో ఈ రెండు జట్లు టాప్‌లో నిలిచాయి. ఐపీఎల్ అరంగేట్రం నుంచి ఉన్న పంజాబ్ కింగ్స్ ఇప్పటి వరకు ఒక్క టైటిల్ గెలవలేదు. కానీ ఈసారి అద్భుత ప్రదర్శనతో నెటిజన్లు దృష్టిని ఆకర్షించింది. అత్యధికంగా సెర్చ్ చేసిన క్రీడా టీమ్స్ జాబితాలో పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ నాలుగు, ఐదో స్థానంలో నిలిచాయి.2008 నుంచి ఆడుతున్నా ఒక్క ట్రోఫీ కూడా గెలవని ఈ జట్లు నెటిజన్ల దృష్టిని ఆకర్షించాయి. గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్ జెయింట్స్ 6, 7 స్థానంలో నిలవగా.. ఫుట్‌బాల్ క్లబ్ పారిస్ సెయింట్ జెర్మైన్ టీమ్ టాప్‌లో నిలవగా.. పోర్చుగీస్ ఫుట్‌బాల్ టీమ్ ఎస్ఎల్ బెంఫికా రెండో స్థానంలో నిలిచింది.

## సెట్స్‌లో అడుగుపెట్టిన

# సమంత..!!



ఇటీవలే రాజ్ నిడిమోరుతో వివాహ బంధంలో అడుగుపెట్టిన సమంత రూత్ ప్రభు.. పెళ్లైన నాలుగు రోజులకే సెట్స్ అడుగుపెట్టింది. తన బ్యానర్ లో స్వీయ నిర్మాణంలో తెరకెక్కుతున్న 'మా ఇంటి బంగారం' సినిమాపై ఫోకస్ పెట్టింది. క్రైమ్ థ్రిల్లర్ గా వస్తున్న ఈ సినిమాపై అప్పుడే అంచనాలు పెరిగిపోయాయి. ఈ చిత్రానికి నందిని రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. సమంత భర్త రాజ్ నిడిమోరు ఈ సినిమాకి కో-ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నాడు. సమంత రూత్ ప్రభు ఇటీవలే దర్శకుడు రాజ్ నిడిమోరుతో కలిసి వివాహ బంధంలో అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 1వ తేదీల తెల్లారుజామున వీరి వివాహం జరిగింది. కొత్త జీవితం ప్రారంభించిన సామ్.. కొన్ని రోజులు సినిమా షూటింగులకు బ్రేక్ తీసుకుంటుందని అభిమానులు భావించారు. అయితే సమంత పెళ్లైన నాలుగు రోజులకే సెట్స్ లో అడుగుపెట్టింది. ఈ విషయాన్ని డైరెక్టర్ నందిని రెడ్డి సోషల్ మీడియాలో వెల్లడించింది. సమంత స్వీయ నిర్మాణంలో ప్రస్తుతం 'మా ఇంటి బంగారం' అనే సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. నందిని రెడ్డి దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇందులో సామ్ తో పాటుగా గుల్షన్ దేవయ్య, దిగంత్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. నటి గౌతమి, మంజుషా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. దసరా పండక్కి ఈ సినిమాని పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభించారు. తాజాగా సామ్ తిరిగి షూటింగ్‌లో జాయిన్ అయినట్లు నందిని రెడ్డి ఇంస్టాగ్రామ్ లో పోస్ట్ పెట్టింది. ఒక ఫొటోని షేర్ చేసింది. ఇంతకుముందు మహానటి కీర్తి సురేష్ కూడా ఇలానే కాళ్ల పారాణి ఆరకముందే సినిమా పనుల్లో బిజీ అయింది. మోడ్రన్ డ్రెస్సులు, మెడలో పసుపు తాడుతో 'బేబీ జాన్' మూవీ ప్రమోషన్స్‌లో పాల్గొంది. ఇప్పుడు సమంత సైతం పెళ్లి చేసుకున్న కొన్ని రోజులకే షూటింగ్ లో అడుగుపెట్టింది. తన బ్యానర్ లో రూపొందుతున్న 'మా ఇంటి బంగారం' సినిమాని వీలైనంత త్వరగా పూర్తి చేయాలనే టార్గెట్ పెట్టుకున్నట్లు అర్థమవుతోంది. ప్రస్తుతం సామ్ - గుల్షన్ దేవయ్య పాల్గొనే కొన్ని కీలక సన్నివేశాలు షూట్ చేస్తున్నట్లు సమాచారం. ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ అనే నిర్మాణ సంస్థ ప్రారంభించి సమంత.. తొలి ప్రయత్నంగా 'శుభం' అనే చిత్రాన్ని నిర్మించింది. ఈ ప్రాజెక్ట్ లో రాజ్ నిడిమోరు కూడా భాగం పంచుకున్నాడు. ఇప్పుడు అదే బ్యానర్ లో ప్రొడక్షన్ నెం.2గా 'మా ఇంటి బంగారం' చిత్రం తెరకెక్కుతోంది. దీనికి రాజ్ కో-ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు. 'ఓ బేబి' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత సమంత, నందినీ రెడ్డి కలిసి చేస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి ఏర్పడింది. 1980ల నేపథ్యంలో సాగే క్రైమ్ థ్రిల్లర్ కథతో గ్రిప్పింగ్ యాక్షన్ డ్రామాగా 'మా ఇంటి బంగారం' రూపొందుతోందని ప్రచారం జరుగుతోంది. ఈ చిత్రానికి సీతా మీనన్, వసంత్ మరిన్‌గంటి కథ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. ఓం ప్రకాష్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తుండగా.. సంతోష్ నారాయణన్ సంగీతం సమకూరుస్తున్నారు. ధర్మేంద్ర కాకరాల ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు. ఇప్పటికే రిలీజైన సమంత ఫస్ట్ లుక్ పోస్టర్ ఆకట్టుకుంది.

/...............




## ఆంధ్ర కింగ్ తాలుకా


# కలెక్షన్స్ జోరు

బాక్స్ ఆఫీస్ దగ్గర లాస్ట్ వీక్ లో మంచి అంచనాల నడుమ రిలీజ్ అయిన ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని నటించిన ఆంధ్ర కింగ్ తాలుకా సినిమా మంచి పాజిటివ్ టాక్ ను సొంతం చేసుకోగా కలెక్షన్స్ పరంగా సినిమా అన్ని చోట్లా జోరు చూపెడుతుంది అనుకున్నా కూడా ఓవరాల్ గా ఆ రేంజ్ లో బాక్స్ ఆఫీస్ దగ్గర ఇంపాక్ట్ ని ఏమి చూపించలేక పోతున్న సినిమా మొదటి వీక్ ని ఎలాగోలా కంప్లీట్ చేసుకోగా రెండో వీక్ లో అడుగు పెట్టిన సినిమా మరింతగా డ్రాప్స్ ను అయితే కొనసాగిస్తూ ఉందని చెప్పాలి ఇప్పుడు.ఓవరాల్ గా 8వ రోజున 6 వేలకు పైగా టికెట్ సేల్స్ ను మాత్రమే సొంతం చేసుకున్న సినిమా తెలుగు రాష్ట్రలలో 25 లక్షల రేంజ్ లో షేర్ ని సొంతం చేసుకోగా వరల్డ్ వైడ్ గా 30 లక్షలకు పైగా షేర్ ని 60 లక్షలకు పైగా గ్రాస్ మార్క్ ని సొంతం చేసుకోగా%ఠా% మొత్తం మీద సినిమా 28 కోట్ల రేంజ్ లో వాల్యూ బ్రేక్ ఈవెన్ టార్గెట్ తో బరిలోకి దిగగా ఇప్పటి వరకు సాధించిన కలెక్షన్స్ కాకుండా ఇంకా 13.54 కోట్ల రేంజ్ లో షేర్ ని అందుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇక ఈ వీకెండ్ లో సినిమా ఎలాంటి కలెక్షన్స్ ని అందుకుంటుందో చూడాలి.

## హైదరాబాద్‌లో దేశంలోనే

# అతిపెద్ద డాల్బీ స్క్రీన్...

### అల్లు సినిమాస్ కొత్త ప్రయోగం



హైదరాబాద్ సినీ ప్రియులకు అల్లు సినిమాస్ ఓ శుభవార్త అందించింది. దేశంలోనే అతిపెద్ద డాల్బీ సినిమా స్క్రీన్‌ను నగరంలో ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ప్రేక్షకులకు సరికొత్త వీక్షణ అనుభూతిని అందించే లక్ష్యంతో ఈ భారీ థియేటర్‌ను సిద్ధం చేస్తున్నారు.

ఈ డాల్బీ సినిమా స్క్రీన్ ఏకంగా 75 అడుగుల వెడల్పుతో ఉండనుంది. అత్యుత్తమ విజువల్స్ కోసం ఇందులో డాల్బీ విజన్, డాల్బీ 3డీ ప్రొజెక్షన్ టెక్నాలజీని ఉపయోగించనున్నారు. దీనికి తోడు ప్రేక్షకులను కథలో లీనమయ్యేలా చేసే డాల్బీ అట్మాస్ సౌండ్ సిస్టమ్‌ను కూడా జతచేస్తున్నారు. వీక్షకులకు ఎలాంటి ఆటంకం లేకుండా సినిమాను ఆస్వాదించేందుకు 'పిచ్-బ్లాక్ స్టేడియం సీటింగ్'ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది.ప్రపంచవ్యాప్తంగా సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'అవతార్: ఫైర్ అండ్ యాష్' సినిమా ప్రదర్శనతో ఈ సరికొత్త డాల్బీ స్క్రీన్‌ను ప్రారంభించాలని నిర్వాహకులు యోచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ కొత్త థియేటర్ ఎప్పుడు ప్రారంభమవుతుందా అని నగరవాసులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.హాలీవుడ్ దర్శక దిగ్గజం జేమ్స్ కామెరాన్ అద్భుత సృష్టి 'అవతార్: ఫైర్ అండ్ యాష్' డిసెంబరు 19న వరల్డ్ వైడ్ గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ చిత్రం కోసం భారత్ లోనూ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



# సుశాంత్ తో పెళ్లి

## వార్తలను ఖండించిన మీనాక్షి టీమ్



టాలీవుడ్ నటి మీనాక్షి చౌదరి, హీరో సుశాంత్ పెళ్లి చేసుకోబోతున్నారంటూ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై ఆమె టీమ్ స్పందించింది. ఈ ప్రచారంలో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేసింది. వీరిద్దరి పెళ్లి వచ్చే ఏడాది జరగనుందంటూ గత రెండు రోజులుగా కొన్ని మీమ్ పేజీలు, సోషల్ మీడియా ఖాతాలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయి.కొన్ని రోజుల క్రితం మీనాక్షి, సుశాంత్ ఓ ఎయిర్‌పోర్టులో కలిసి కనిపించడంతో ఈ వదంతులకు మళ్లీ రెక్కలొచ్చాయి. ఈ నేపథ్యంలో మీనాక్షి టీమ్ అధికారికంగా స్పందిస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది. "సుశాంత్, మీనాక్షి కేవలం మంచి స్నేహితులు మాత్రమే. వారిద్దరి మధ్య స్నేహం తప్ప మరే బంధం లేదు" అని తేల్చి చెప్పింది. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని నమ్మవద్దని, మీనాక్షికి సంబంధించిన ఏ విషయమైనా తామే అధికారికంగా ప్రకటిస్తామని తెలిపింది. ఈ పుకార్లకు ఇకనైనా ఫుల్‌స్టాప్ పెట్టాలని కోరింది.

ఇంతకుముందు కూడా ఇదే తరహా ప్రచారం జరగగా, స్వయంగా మీనాక్షి చౌదరి స్పందించి అవన్నీ అబద్ధాలని కొట్టిపారేశారు. అయినప్పటికీ వదంతులు ఆగకపోవడంతో ఆమె టీమ్ మరోసారి వివరణ ఇచ్చింది. 'ఇచ్చట వాహనములు నిలపరాదు' సినిమాలో మీనాక్షి, సుశాంత్ కలిసి నటించారు. ఆ సినిమా సమయం నుంచి వారి మధ్య మంచి స్నేహం కొనసాగుతోంది.

# ధనుష్ 100 కోట్ల మార్క్

బాక్స్ ఆఫీస్ దగ్గర హిందీలో చాలా టైం తర్వాత మంచి బజ్ తో వచ్చిన కోలివుడ్ స్టార్ హీరో ధనుష్ నటించిన హిందీ సినిమా తేరే ఇష్క్ మే సినిమా డీసెంట్ రివ్యూలను సొంతం చేసుకోగా కలెక్షన్స్ పరంగా సినిమా మంచి జోరుని చూపెడుతూ ఉండగా సినిమా ఓవరాల్ గా%ఠా% వర్కింగ్ డేస్ లో కూడా మంచి ట్రెండ్ ను చూపెడుతూ ఉండగా 5 డేస్ కంప్లీట్ అయ్యే టైంకి సినిమా 69.35 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ మార్క్ ని సొంతం చేసుకోగా 6వ రోజున వర్కింగ్ డే లో మరోసారి ఎక్స్ లెంట్ గా హెూల్డ్ ని చూపించిన సినిమా%ఠా%6.89 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ మార్క్ ని సొంతం చేసుకుంది%ఠా%ఇక టోటల్ గా 6 డేస్ కంప్లీట్ అయ్యే టైంకి సినిమా 76.24 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ ని అందుకోగా డబ్ వర్షన్స్ తో కలిపి సినిమా 79.75 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ ని అందుకోగా%ఠా%ఇండియాలో గ్రాస్ 93 కోట్ల రేంజ్ లో సొంతం చేసుకుంది. ఇక సినిమా ఓవర్సీస్ లో 1 మిలియన్ రేంజ్ లో వసూళ్ళని అందుకోగా ఓవరాల్ గా వరల్డ్ వైడ్ గా ఇప్పుడు 6 రోజుల్లో సాధించిన కలెక్షన్స్ తో 100 కోట్ల మార్క్ ని దాటేసి మాస్ రచ్చ చేయడం విశేషం.



## 'మన శంకర వరప్రసాద్‌గారు' నుంచి మరో సాంగ్.. ప్రోమో వచ్చేసింది!

మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'మన శంకర వరప్రసాద్‌గారు' నుంచి మరో క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. ఈ సినిమా నుంచి రెండో పాటను విడుదల చేసేందుకు చిత్ర బృందం తేదీని ఖరారు చేసింది. 'శశిరేఖ' పేరుతో రానున్న ఈ పాటను ఈ నెల 8న విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా పాటకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన ప్రోమోను కూడా అభిమానులతో పంచుకుంది.ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన తొలి పాట 'మీసాల పిల్ల' యూట్యూబ్‌లో సంచలనం సృష్టిస్తూ సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది. ఆ పాట విజయంతో ఫ్యాన్స్ ఉత్సాహంగా ఉండగా, ఇప్పుడు రెండో పాట అప్‌డేట్ వారిలో మరింత జోష్ నింపింది.ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. మెగాస్టార్‌తో పాటు విక్టరీ వెంకటేశ్, నయనతార, కేథరిన్ థ్రెసా వంటి భారీ తారాగణం ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల, వి. హరికృష్ణ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

